విశాలాంధ్ర

తిరుపతి జిల్లా

చిత్తూరు జిల్లా

మంగళవారం 11 నవంబరు 2025 8 పేజీలు

ఢిల్లీ ఎర్రకోట వద్ద జరిగిన పేలుడు కేంద్ర నిఘా వైఫల్యం

- అన్ని రాష్ట్రాలలోని ప్రధాన పట్టణాలలో జనసంచారాలు ఉన్న ప్రాంతాలలో రాష్ట్ర ప్రభుత్వాలను అప్రమత్తం చేయండి
- చనిపోయిన కుటుంబాలకు 50 లక్షల రూపాయల నష్టపరిహారం చెల్లించాలి
- సిపిఐ జిల్లా కార్యదర్శి పి.మురళి డిమాండ్

విశాలాంధ్ర-తిరుపతి: ఢిల్లీ ఎర్రకోట మెట్రో స్టేషన్ గేట్ నెంబర్ వన్ వద్ద జరిగిన పేలుడు కేంద్ర ప్రభుత్వ నిఘా వైఫల్యానికి నిదర్శనమని సిపిఐ తిరుపతి జిల్లా కార్యదర్శి మురళి ఒక ప్రకటనలో తెలిపారు. పోలీస్ అధికారులు చెబుతున్న వివరాలకు బాధితులు చెబుతున్న వివరాలకు చాలా తేడా ఉందని పోలీసులు చెబుతున్నది ఓ వాహనం చిన్నగా వచ్చి రెడ్ లైట్ సిగ్నల్ దగ్గర ఆగిందని అప్పుడు భారీ పేలుడు జరిగింది అని చెబుతున్నారు సంఘటనను చూసిన స్థానికులు పెద్ద ఎత్తున భారీ పేలుడు జరిగిందని ఏం జరిగిందో చేరుకునే లోపే అక్కడ వాహనాలు పేలిపోవడం కాలిపోవడం క్షతగాత్రులు మొక్కలు ముక్కలుగా రోడ్లపై పడి ఉండడం వాహనాలు షాపులు ఇండ్ల కిటికీలు సైతం భారీ పేలుడుకు పగిలిపోయాయని చెబుతున్నారు. కేంద్ర హోం మంత్రి అమిత్ షా విచారణకు ఆదేశించామని ఇప్పటికే ఎన్ఎస్జీ, ఎన్ఐఏ ఏజెన్సీలు ఇప్పటికే సంఘటనా స్థలానికి చేరుకున్నాయని

2 లో

పత్రికా స్వేచ్ఛను కాపాడండి

- పత్రికా విలేకరులను బెదిరించడం మానుకోవాలి
- అక్రమ మైనింగ్, గ్రావెల్, ఇసుక రవాణాను అరికట్టాలి
- సిపిఐ చిత్తూరు జిల్లా కార్యదర్శి ఎస్.నాగరాజు డిమాండ్

విశాలాంధ్ర-చిత్తూరు: పత్రికా స్వేచ్ఛను హరించడం, పత్రికా విలేకరులను బెదిరించడానికి వ్యతిరేకంగా సిపిఐ ప్రజా సంఘాలైన ఎన్ఎఫ్ఐడబ్ల్యూ, ఏఐటియుసి, డిహెచ్‌పిఎస్, రైతు సంఘం, వ్యవసాయ కార్మిక సంఘం నాయకుల ఆధ్వర్యంలో సోమవారం చిత్తూరు మహాత్మా గాంధీ విగ్రహం వద్ద నిరసన కార్యక్రమం వి.సి.గోపీనాథ్, దాసరి చంద్ర, కే. మణి నాయకత్వంలో జరిగింది ఈ సందర్భంగా సిపిఐ చిత్తూరు జిల్లా కార్యదర్శి ఎస్.నాగరాజు మాట్లాడుతూ చిత్తూరు జిల్లాలో అక్రమంగా మైనింగ్, గ్రావెల్, ఇసుక అక్రమ రవాణా జరుగుతున్న జిల్లా కలెక్టర్, సంబంధిత అధికారులు పట్టించుకోకపోవడం బాధాకరమన్నారు. గంగాధర్ నెల్లూరు నియోజకవర్గంలో గత రెండు నెలలుగా క్వారీలు లో ఉన్న గ్రావెల్ ను అక్రమంగా తమిళనాడు రాష్ట్రానికి తరలిస్తూ ఆ గ్రామపంచాయతీకి కోట్లాది రూపాయలు ఆదాయాన్ని గండి కొడుతూ ఆదాయం కోల్పోతున్నదని అనేకసార్లు జిల్లా కలెక్టర్ కు,మైనింగ్ అధికారులకు ఆ మండల తాసిల్దార్ కు రాతపూర్వకంగా తెలియజేసిన పట్టించుకోకపోవడం దురదృష్టకరమన్నారు. అధికారులు, రాజకీయ నాయకులు చేస్తున్న అక్రమాలను, అవినీతిని పత్రికా రూపంలో, ఎలక్ట్రాన్ మీడియా ద్వారా ప్రభుత్వానికి ఇటు ఉన్నతాధికారుల దృష్టికి వెలుగులోకి తీసుకొస్తున్న సామాన్య విలేకరులపై ఉన్నత స్థాయిలో ఉన్న అధికారులు రాజకీయ నాయకుల ఒత్తిడితో సామాన్య పత్రికా విలేకరుల పై చర్యలు తీసుకోవడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. పత్రికా విలేకరులు తప్పు చేసి ఉంటే ఒక నిజాయితీ అధికారి ద్వారా ఒక కమిటీని వేసి నిజా నిజాలను వెలికి తీసి నేరము రుజువైతే జిల్లా కలెక్టర్ చర్యలు తీసుకునే అధికారం ఉన్నది కానీ ఫోన్ ద్వారా ప్రత్యక్షంగా పత్రికా విలేకరులను బెదిరించడం చివరికి తండ్రి తప్పు చేశాడని చదువుకుంటున్న అభం శుభం తెలియని వారి పిల్లల టార్గెట్ చేయడం శోచనీయమన్నారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్, మైనింగ్ అధికారులు జోక్యం చేసుకొని గంగాధర్ నెల్లూరు నియోజకవర్గంలో జరుగుతున్న అక్రమ గ్రావెల్,ఇసుక అక్రమ రవాణాను అడ్డుకోవాలని డిమాండ్ చేశారు. జిల్లాలో అక్రమంగా జరుగుతున్న క్వారీలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. పాలసముద్రం మండలం లో అక్రమంగా జరుగుతున్న క్వారీలను రద్దు చేయాలని అక్కడి గ్రామ ప్రజలు చేస్తున్న నిరసన కార్యక్రమంలో సిపిఐ నాయకత్వం ప్రత్యక్షంగా పాల్గొని ఆ మండల తాసిల్దార్ కువినతి పత్రం కూడా ఇవ్వడం జరిగింది అప్పటి తాసిల్దారు అక్రమ రవాణా నిలిపివేస్తే, అక్రమ క్వారీలపై చర్యలు తీసుకున్న తాసిల్దార్ ను వెంటనే బదిలీ చేస్తూ మరొక తాసిల్దార్ని నియమించడంతో ఆ యొక్క తాసిల్దారు సమస్యలు ఉన్న క్వారీలకు ఎన్ఓసి ఇవ్వడం ఎంతవరకు సమంజసం అని సూటిగా ప్రశ్నించారు. ఇప్పటికైనా సామాన్య విలేకరులపై తీసుకున్న చర్యలు పున పరిశీలించాలని కలెక్టర్ కు విజ్ఞప్తి చేస్తున్నది పత్రిక విలేకరులు తప్పు చేస్తే సంబంధిత అధికారుల ద్వారా చర్యలు తీసుకుంటే కమ్యూనిస్టు పార్టీకి ఎలాంటి

2 లో

రాష్ట్రపతి పర్యటనకు ఏర్పాట్లు

- లోపాలకు తావివ్వరాదని కలెక్టర్ హెచ్చరిక
- బందోబస్తు పకడ్బందీగా ఉండాలని ఎస్పీ ఆదేశాలు
- విభాగాల సమన్వయంతో పర్యటన ఏర్పాట్లు పూర్తి చేయాలి

విశాలాంధ్ర-తిరుపతి కలెక్టరేట్: ఈ నెల 20, 21 తేదీల్లో భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము తిరుపతి జిల్లాలో రెండు రోజులపాటు పర్యటించనున్నారు. భారత రాష్ట్రపతి పర్యటనలో చిన్నపాటి లోపాలకు కూడా తావివ్వరాదని జిల్లా కలెక్టర్ డా.ఎస్. వెంకటేశ్వర్, జిల్లా ఎస్పీ సుబ్బరాయుడు అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో రాష్ట్రపతి పర్యటన ఏర్పాట్లపై సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, నవంబర్ 20న మధ్యాహ్నం 3.25 గంటలకు రాష్ట్రపతి రేణిగుంట విమానాశ్రయానికి చేరుకుంటారని, తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారిని దర్శించుకుని, అనంతరం తిరుమలలోని శ్రీ పద్మావతి అతిథి గృహంలో రాత్రికి బస చేయనున్నారని తెలిపారు. మరుసటి రోజు ఉదయం శ్రీ వరాహస్వామి, అనంతరం శ్రీ వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్న తరువాత రాష్ట్రపతి హైదరాబాద్‌కు తిరుగు ప్రయాణం కానున్నారు. రాష్ట్రపతి పర్యటనలో వైద్య ఆరోగ్య శాఖ, ఫైర్ సేఫ్టీ, ఫుడ్ సేఫ్టీ, విద్యుత్, శానిటేషన్, ట్రాఫిక్ నియంత్రణ, ప్రోటోకాల్ తదితర విభాగాలు తమ తమ ఏర్పాట్లను పకడ్బందీగా పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు. ఎస్పీ సుబ్బ రాయుడు మాట్లాడుతూ., పోలీస్ శాఖ తరఫున బందోబస్తు పటిష్టంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని, ఎలాంటి నిర్లక్ష్యానికి తావు ఇవ్వొద్దని పోలీస్ అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ సమావేశంలో ట్రైనీ కలెక్టర్ సందీప్ రఘు వాన్షి, అదనపు ఎస్పీ రవిమనోహరచారి, డీఆర్ఓ నరసింహులు, ఆర్డీవోలు రామ్ మోహన్, భాను ప్రకాష్ రెడ్డి, డీఎంహెచ్ఓ బాలకృష్ణ నాయక్, ఆర్ బి ఎస్సి. రాజా నాయక్, టిటిడి, విమానాశ్రయ, ఫుడ్ సేఫ్టీ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

'డయల్ యువర్ సిఎండి'కి విశేష స్పందన

ఎపిఎస్పిడిసిఎల్ సిఎండి శివశంకర్ లోతేటి వెల్లడి

విశాలాంధ్ర-తిరుపతి: విద్యుత్ వినియోగదారుల సమస్యల సత్వర పరిష్కారం కోసం నిర్వహిస్తున్న డయల్ యువర్ ఏపీఎస్పీడీసీఎల్ సిఎండి కార్యక్రమానికి విశేష స్పందన లభిస్తోందని ఆ సంస్థ చైర్మన్ మేనేజింగ్ డైరెక్టర్ శివశంకర్ లోతేటి తెలిపారు. ఏపీ ఎస్పీడీసీఎల్ కార్పొరేట్ కార్యాలయంలో సోమవారం ఉదయం డయల్ యువర్ ఏపీఎస్పీడీసీఎల్ సిఎండి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమం ద్వారా తిరుపతి, చిత్తూరు, నెల్లూరు, కడప, అన్నమయ్య, కర్నూలు, నంద్యాల, అనంతపురం, శ్రీసత్యసాయి జిల్లాల నుంచి 76 మంది వినియోగదారులు తమ విద్యుత్ సమస్యలను సిఎండి దృష్టికి తీసుకువచ్చారు. వ్యవసాయ విద్యుత్ కనెక్షన్ల మంజూరు, గృహాలపై వెళ్ళే విద్యుత్ లైన్లు, పాఠశాల ప్రాంగణంలో వున్న విద్యుత్ లైన్ల మార్పు, కాలిపోయిన/చోరీకి గురైన ట్రాన్స్ ఫార్మర్లను మార్చడంలో జాప్యం, విద్యుత్ బిల్లులు, విద్యుత్ లైన్లు/స్తంభాల మార్పిడి, విద్యుత్ లైన్లకు దగ్గరగా చెట్ల కొమ్మలు వుండడం, ఇనుప విద్యుత్ స్తంభాల మార్పు, వ్యవసాయానికి విద్యుత్ సరఫరా వేళలు, విద్యుత్ స్తంభాలపై డిష్ వైర్లు వేలాడుతుండడం, విద్యుత్ సరఫరాలో అంతరాయాలు తదితర సమస్యలు వీటిలో వున్నాయి. ఈ సమస్యలపై వారికి సిఎండి శివశంకర్ లోతేటి సమాధానమిస్తూ వినియోగదారుల సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. సంస్థ

2 లో

పత్రికా స్వేచ్ఛను కాపాడండి

(మొదటి పేజీ తరువాయి) అభ్యంతరం లేదు కానీ మీరు తీసుకున్నటువంటి చర్యలను చూస్తే పిచ్చుకపై బ్రహ్మాస్త్రంగా ఉన్నదని ఆవేదన వ్యక్తం చేశారు. గంగాధర్ నెల్లూరు నియోజకవర్గంలో జరుగుతున్న అక్రమ క్వారీలు అక్రమ గ్రావెల్ అక్రమ ఇసుకపై నిజాయితీ గల అధికారులతో ఒక కమిటీని వేసి దర్యాప్తు దర్యాప్తు జరిపించాలని సిపిఐ డిమాండ్ చేస్తున్నది గ్రామాల్లో అక్రమ కోరీలు అక్రమ క్వారీలు నడుపుతూ గ్రావెల్, ఇసుక తమిళనాడు రాష్ట్రానికి అక్రమంగా టన్నులు టన్నులుగా తరలిస్తూ కోట్లాది రూపాయలు దోచుకుంటున్న వారు పౌరుల గ్రామాల్లో అక్రమ క్వారీల నుండి గ్రావెల్, ఇసుకను తరలించకుండా పర్యావరణాన్ని రక్షించుకోవడానికి తరలిపోకుండా అడ్డుకుంటున్న గ్రామ ప్రజలు పౌరుల? అధికారులే సమాధానం చెప్పాలి. ఈనిరసన కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు గోపీనాథ్, మణి, ఏ.పీ మహిళా సమైక్య జిల్లా కార్యదర్శి కె.విజయ గౌరీ, ఏఐటీయూసీ జిల్లా నాయకులు దాసరి చంద్ర, కే. రమాదేవి, డి హెచ్ పి ఎస్ జిల్లా నాయకులు మహేష్,ఆటో యూనియన్ జిల్లా కార్యదర్శి విజయ్ కుమార్,సిపిఐ జిల్లా సమితి సభ్యులు సంగీతం గుర్రప్ప, జమిలాభి, బాలాజీ రావు, రఘు, రమేష్, కోమల, లత, దేవయాని, పైరోజ్,డేవిడ్, చాంద్ భాషా, తిరువెంగడం, రాజేశ్వరి, దినేష్, మునస్వామి, అహ్మద్ ఖాన్, నాగమ్మ తో పాటు పెద్ద ఎత్తున వ్యవసాయ కార్మికులు పాల్గొన్నారు.

కేంద్ర నిఘా వైఫల్యం

(మొదటి పేజీ తరువాయి) అనుమానితులను అదుపులోకి తీసుకున్నా మని మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని చెబుతున్నారు ఇది సరైనది కాదని నిగా వైఫల్యం వల్ల భారీగా పేలుడు జరిగిందని పోలీస్ అధికారులు చెబుతున్నట్టు 9 మంది చనిపోయారు అనడం సరైనది కాదని ఇంకా పదుల సంఖ్యలో చనిపోయారని 100 మందికిపైగా క్షతగాత్రులయ్యాలని చాలా వాహనాలు ధ్వంసం అయ్యాయని భారీ నష్టం జరిగిందని వారందరినీ ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని మృతుల కుటుంబాలకు కనీసం 50 లక్షల రూపాయలు ఒక్కొక్క కుటుంబానికి అందజేయాలని సిపిఐ గా డిమాండ్ చేస్తున్నామని దీనిపై సమగ్ర విచారణ చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు ఢిల్లీ ఎర్రకోట ముందే ఇలాంటి భారీ పేలుడు జరగడం చాలా దురదృష్టకరమని ఇలాంటి పేలుడు దేశంలోని ప్రధాన పట్టణాలలో జనసంచారం ఎక్కువగా ఉన్నటువంటి ప్రదేశాలలో జరిగే అవకాశం ఉందని అన్ని రాష్ట్ర ప్రభుత్వాలను అప్రమత్తం చేయవలసిన బాధ్యత కేంద్రంపై ఉందని అందుకు యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు అలాగే ఇలాంటి ఉగ్రదాడులు ఎలక్షన్ జరిగే సందర్భంలో ఇలాంటి దాడులు జరగడం పదే పదే జరగడం కేంద్ర ప్రభుత్వంపై మండిపడ్డారు.

విశేష స్పందన

(మొదటి పేజీ తరువాయి) పరిధిలోని 9 జిల్లాల్లో ప్రత్యేకాధికారులు ఆయా సమస్యలను పరిష్కారం అయ్యేంత వరకు స్వయంగా పర్యవేక్షిస్తారని తెలిపారు. తద్వారా సమస్యలను సత్వరం పరిష్కరించవచ్చని వివరించారు. దీర్ఘకాలిక విద్యుత్ సమస్యలను ఈ కార్యక్రమం ద్వారా తమ దృష్టికి తీసుకువచ్చినట్లయితే వీలైనంత త్వరగా వాటిని పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. గత సోమవారం నిర్వహించిన డయల్ యువర్ సీఎండి కార్యక్రమం ద్వారా నమోదైన 87 సమస్యల్లో 62 సమస్యలను ఇప్పటికే పరిష్కరించినట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమం ద్వారానే కాకుండా వినియోగదారులు విద్యుత్ శాఖ టోల్ ఫ్రీ నంబర్లు: 1912 లేదా 1800 425 155333కు కాల్ చేయడం లేదా వాట్సాప్ నంబరు: 91333 31912కు చాట్ చేయడం ద్వారా కూడా విద్యుత్ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చి, పరిష్కరించుకోవచ్చని సూచించారు. సంస్థ డైరెక్టర్ (ప్రాజెక్ట్స్ అండ్ ఐటి) పి.అయూబ్ ఖాన్, డైరెక్టర్ (టెక్నికల్ - హెచ్ఆర్ డి) కె. గురవయ్య, డైరెక్టర్/ ఫైనాన్స్ (ఎఫ్ఎసి) కె. రామమోహన్ రావు, చీఫ్ జనరల్ మేనేజర్లు జె. రమణా దేవి, కె. ఆదిశేషయ్య, పి. సురేంద్ర నాయుడు, యం. మురళీ కుమార్, జనరల్ మేనేజర్లు సి.హెచ్. రామచంద్రరావు, జి. చక్రపాణి, డి. సురేంద్ర రావు, సి. ప్రసాద్, వెంకటరాజు, భాస్కర్ రెడ్డి, జగదీష్, పాల్గొన్నారు.

21న పెన్షనర్ల సంఘు సమావేశం

విశాలాంధ్ర-చిత్తూరు: జిల్లా ప్రభుత్వ పెన్షనర్ల సంఘ సమావేశాన్ని ఈనెల 21 తేదీన నిర్వహించినట్లు జిల్లా పెన్షనర్ల సంఘం అధ్యక్షులు నాగరాజు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశాన్ని చిత్తూరులోని పెన్షన్ల సంఘ భవనంలో నిర్వహించడం జరుగుతుందని. ప్రధానంగా డీఏ బకాయిలు, హెల్త్ కార్డులు, పిఆర్సి బకాయిలు తదితర అంశాలపై చర్చించడం జరుగుతుందని కావున ఈ సమావేశానికి జిల్లాలోని పెన్షనర్లు అందరూ హాజరుకావాలని తెలిపారు.

నిమోనియాను నిలువరించేందుకు అవగాహన అవసరం

విశాలాంధ్ర-తిరుపతి కలెక్టరేట్: ఐదేళ్ల లోపు పిల్లల్లో నిమోనియా వల్ల సంభవించే మరణాలను తగ్గించడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని జిల్లా కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్ అన్నారు. సోమవారం కలెక్టరేట్‌లోని పీజీఆర్ఎస్ సమావేశ మందిరంలో ట్రైనీ కలెక్టర్ సందీప్ రఘువాన్షీ, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వి. బాలకృష్ణ నాయక్‌లతో కలిసి సాన్స్ (సోషియల్ అవేర్నెస్ అండ్ యాక్షన్ టు న్యూట్రలైజ్ నిమోనియా సక్సెస్ఫులీ) కార్యక్రమం కింద బ్యానర్లు, పోస్టర్లను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.., నవంబర్ 12 నుండి 2026 ఫిబ్రవరి 28 వరకు జిల్లాలో సాన్స్ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్టు తెలిపారు. నిమోనియాను అరికట్టడానికి సామాజిక అవగాహన అత్యంత అవసరమని, తల్లిదండ్రులు చిన్నపిల్లల్లో నిమోనియా లక్షణాలు గమనించిన వెంటనే వైద్యులను సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమం ద్వారా తల్లిదండ్రులకు నిమోనియా లక్షణాలు, నివారణ చర్యలు, చికిత్స పద్ధతులపై అవగాహన కల్పించనున్నారు. అలాగే ఆశా కార్యకర్తల ద్వారా నిమోనియా బారినపడిన పిల్లలకు తక్షణ చికిత్స అందేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. జిల్లాలోని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలో ఈ కార్యక్రమం నిర్వహించబడుతుందని చెప్పారు. ప్రజలందరూ, ముఖ్యంగా చిన్నపిల్లల తల్లులు ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి శాంతకుమారి, డిపిహెచ్ఎన్ఓ మంజుల, డిప్యూటీ డెమో షేక్ ఖాజావలి, మురళి తదితరులు పాల్గొన్నారు.

పింఛన్ వెరిఫికేషన్‌కు వెళ్లి వ్యక్తి అదృశ్యం

విశాలాంధ్ర-గూడూరు: గూడూరు మండల పరిధిలోని పాలిచర్ల గ్రామానికి చెందిన ఏలేష (55) పింఛన్ వెరిఫికేషన్ కోసం ఈ నెల 6వ తేదీన తిరుపతి రుయా ఆసుపత్రికి వెళ్లి అదృశ్యమయ్యాడు. రుయా ఆసుపత్రిలో రోజు మొత్తం పరీక్షల కోసం ఉన్న ఆయనను డాక్టర్లు సిమ్స్ హాస్పిటల్‌కి వెళ్లాలని సూచించారని కుటుంబ సభ్యులు తెలిపారు. అయితే రాత్రి ఆలస్యం కావడంతో రుయా ఆసుపత్రిలోనే బస చేయగా, రాత్రి 9.30 గంటల సమయంలో ఆసుపత్రి ప్రాంగణం నుండి బయటకు వెళ్లి మళ్లీ తిరిగి రాలేదని, అప్పటి నుంచి ఇప్పటివరకు ఏలేష ఆచూకీ లభించకపోవడంతో కుటుంబ సభ్యులు తీవ్ర ఆందోళన వ్యక్తం చెందారు. ఏలేష మానసిక స్థితి పూర్తిగా సవ్యంగా లేనట్లు కుటుంబ సభ్యులు పేర్కొన్నారు. ఈ విషయమై అతని భార్య తిరుపతి ఈస్ట్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చర్యలు ప్రారంభించినట్లు సమాచారం. ఏలేష ఆచూకీ తెలిసినవారు 63000 62708, 85007 78160 నంబర్లకు సమాచారం ఇవ్వాలని కుటుంబ సభ్యులు ఓ ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

ప్రత్యేక ప్రతిభావంతుల కోసం జాబ్ మేళా

విశాలాంధ్ర-తిరుపతి కలెక్టరేట్: తిరుపతిలోని డ్రీం ఫౌండేషన్, చెషైర్ డిసబిలిటీ ట్రస్ట్ సంయుక్త ఆధ్వర్యంలో బుధవారం ఉదయం 9 గంటల నుండి ప్రత్యేక ప్రతిభావంతుల (చెవిటి, మూగ, శారీరక వైకల్యం ఉన్న) నిరుద్యోగ యువతీ యువకుల కోసం జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు డ్రీం ఫౌండేషన్ సెంటర్ మేనేజర్ రవికుమార్ రెడ్డి, జిల్లా నైపుణ్య అభివృద్ధి సంస్థ అధికారి, ఆర్ లోకనాథం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమం డ్రీం ఫౌండేషన్ కార్యాలయం (డోర్ నెం: 4-151/ఎ, గోవిందనగర్, మంగళం రోడ్, తిరుపతిలో జరగనుందని, తిరుపతి, బెంగళూరు, హైదరాబాద్, చెన్నై ప్రాంతాలకు చెందిన బహుళ జాతీయ కంపెనీలు ఈ మేళాలో పాల్గొని, ప్రత్యేక ప్రతిభావంతులకు ఉద్యోగ అవకాశాలు కల్పించనున్నాయని తెలిపారు. 10వ తరగతి, ఇంటర్మీడియట్, ఐటీఐ, డిప్లొమా, డిగ్రీ లేదా పీజీలో ఉత్తీర్ణత సాధించిన, 19 నుండి 32 సంవత్సరాల వయస్సు కలిగిన ప్రత్యేక ప్రతిభావంతులు ఈ మేళాకు అర్హులని తెలిపారు. తమ పనులను ఇతరుల సహాయం లేకుండా స్వయంగా చేయగలిగిన వారు మాత్రమే పాల్గొనవలసిందిగా నిర్వాహకులు సూచించారు. ఇంటర్వ్యూలకు హాజరయ్యే అభ్యర్థులు ముందుగా ఫోన్ ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చని, స్పాట్ రిజిస్ట్రేషన్ సౌకర్యం కూడా ఉందని మరిన్ని వివరాలకు: 9985580557, 8985429213 నెంబర్లను సంప్రదించవచ్చని ఆ ప్రకటనలో తెలియజేశారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ

విశాలాంధ్ర-చిత్తూరు: వైద్య సేవల సహాయార్థం లబ్ధిదారులకు రూ.16 లక్షల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ పంపిణీ చేశారు. సోమవారం చిత్తూరు ఎమ్మెల్యే కార్యాలయం ప్రజాదర్బార్ లో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో అనారోగ్య కారణాలతో వివిధ ఆసుపత్రిలో చికిత్స చేయించుకుని ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఆర్థిక సాయం కోసం చిత్తూరు ఎమ్మెల్యే ద్వారా దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకు మంజూరైన చెక్కులను ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గంలో ప్రజలు వైద్య సాయం కోసం ఇబ్బందులు పడకూడదనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా సహాయం చేస్తున్నట్లు చెప్పారు. లబ్ధిదారులను పేరుపేరునా పిలిచి అని ఆరోగ్య సమాచారాన్ని అడిగి తెలుసుకుని చెక్కులను అందించారు. ఈ కార్యక్రమంలో చిత్తూరు పార్లమెంటరీ తెదేపా అధ్యక్షుడు సీఆర్ రాజన్, మొదలియార్ కార్పొరేషన్ చైర్మన్ త్యాగరాజులు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ అనురాధ, నాయకులు సుబ్బా నాయుడు, మోహన్ రాజ్, గిరి, సీఎం విజయ తదితరులు పాల్గొన్నారు.

అకౌంటింగ్ అనేది గుండె లాంటిది

విశాలాంధ్ర-పుత్తూరు: అకౌంటింగ్ అనేది ప్రతి ఆర్థిక సంస్థకు గుండె లాంటిదని, సంస్థల ఆదాయ వ్యయాలను పారదర్శకంగా నిర్వహించి ఆర్థిక వ్యవస్థను అకౌంటెంట్లు స్థిరంగా ఉంచుతారని డాక్టర్ బి. చంద్రమౌళి అన్నారు. సోమవారం అంతర్జాతీయ అకౌంటింగ్ దినోత్సవం సందర్భంగా ప్రభుత్వ డిగ్రీ కళాశాల, పుత్తూరులో.. కామర్స్ విభాగం ఆధ్వర్యంలో సభ నిర్వహించారు. ఈ సభలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ బి. చంద్రమౌళి మాట్లాడుతూ అకౌంటెంట్లు, ఆర్థిక వృత్తి నిపుణులు సమాజానికి ఎన్నో సేవలు అందిస్తున్నారని అన్నారు. అకౌంటెంట్లు పారదర్శకంగా, నిబద్ధతతో నిర్వహించడం ద్వారా దేశ ఆర్థిక అభివృద్ధికి తోడ్పడతారని, వీరి సేవలు వెలకట్టలేనివని ప్రిన్సిపాల్ తెలిపారు. డిగ్రీ తర్వాత విద్యార్థులు అకౌంటింగ్ రంగంలో ఉద్యోగ అవకాశాలు మెరుగ్గా ఉంటాయని, ఆ రంగంలో చేయవలసిన కోర్సుల వివరాలను కామర్ శాఖ అధ్యక్షులు డాక్టర్ ఏ. దేవకి వివరించారు. ఈ సందర్భంగా విద్యార్థిని విద్యార్థులకు క్విజ్, ఉపన్యాసం పోటీలు నిర్వహించి, విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఏ. దేవకీ, డాక్టర్ వి. వాసవి, డాక్టర్ జి. తిరుమలయ్య, డాక్టర్ కే. శ్రీనివాసులు, లక్ష్మీబాయి, జ్యోతి విద్యార్థులు పాల్గొన్నారు.

తహసీల్దారు పేరుతో పేదలకు టోకరా

విశాలాంధ్ర-తిరుపతి కలెక్టరేట్: రేణిగుంట మండలం యలమంద్యం పంచాయతీ పరిధిలోని అడుసుపల్లెలో జగనన్న స్వగృహకల్ప పథకానికి కేటాయించిన గృహస్థలాలు మోసగాళ్ల బారిన పడ్డాయి. శశికళ అనే మహిళ తాను ఎమ్మార్వోనని చెప్పుకుంటూ పేద ప్రజలను నమ్మబలికి ఒక్కొక్కరి నుండి రూ.1.50 లక్షల చొప్పున వసూలు చేసినట్లు బాధితులు ఆరోపించారు. నకిలీ జగనన్న హౌస్ సైట్ పట్టాలు తయారు చేసి వందల మంది పేద, మధ్యతరగతి ప్రజలను మోసం చేసినట్లు తెలిపారు. బాధితులు అక్కడ ఇల్లు నిర్మిస్తుండగా, అసలైన లబ్ధిదారులు వచ్చి వాటిని కూల్చాడంతో అసలు బాగోతం బయటపడిందని, మోసపోయామని తెలుసుకొని కలెక్టర్ కు ఫిర్యాదు చేయటానికి వచ్చామని బాధితులు ఆవేదనతో తెలిపారు. ఆమె వల్ల నష్టపోయిన వారి నుంచి కొన్ని కోట్ల మోసం జరిగినట్లు, తెర వెనక పెద్ద నాయకులు, రెవెన్యూ అధికారులు ఉన్నారని బాధితులు ఆరోపించారు. శశికళ గతంలో ఎమ్మార్వో కార్యాలయంలో పనిచేసినప్పటికీ ప్రస్తుతం సస్పెండ్ లో ఉన్నా, తాను ఇప్పటికీ అధికారిణినని చెప్పి ప్రజలను మోసం చేసినట్లు ఆరోపించారు. ఈ ఘటనపై బాధితులు సోమవారం తిరుపతి కలెక్టరేట్‌లో జరిగిన 'ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్)' సమావేశంలో జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేసి, తగిన చర్యలు తీసుకొని న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు.

క్రీడాకారులకు అన్ని సౌకర్యాలు కల్పిస్తాం

ఎంఎల్ఏ పులివర్తినాని

విశాలాంధ్ర-చంద్రగిరి: కూటమి ప్రభుత్వం క్రీడాకారులకు ఇచ్చిన మాటకు కట్టుబడి ఉందని చంద్రగిరి నియోజకవర్గ క్రీడాకారులు కు అన్ని సౌకర్యాలు కల్పిస్తామని శాసనసభ్యులు పులివర్తి నాని అన్నారు. చంద్రగిరి నియోజక వర్గాన్ని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆలోచన విధానాలతో మరింత అభివృద్ధి చేస్తామని తెలిపారు. చంద్రగిరి పట్టణంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో నూతనంగా నిర్మిస్తున్న ఇండోర్ స్టేడియం పనులు పరిశీలనకు విచ్చేసిన ఎమ్మెల్యేకి శాప్ చైర్మన్ రవినాయుడుకి మండలస్థాయి నాయకులు కార్యకర్తలు అధికారులు ఘనంగా స్వాగతం పలికారు. సుమారు 1 కోటి 50 లక్షల రూపాయలతో ఇండోర్ స్టేడియం నిర్మిస్తున్నట్లు నాని తెలిపారు. గత ప్రభుత్వం క్రీడారంగాన్ని నిర్వీర్యం చేసిందని ఇండోర్ స్టేడియం కు శాప్ చైర్మన్ రవి నాయుడు ద్వారా అదనపు నిధులను కూడా సమకూర్చే ప్రయత్నం చేస్తామన్నారు. కూటమి ప్రభుత్వం ఇచ్చిన మాటకు కట్టుబడి క్రీడాకారులకు అన్ని రకాల ప్రోత్సాహకాలు అందిస్తుం దన్నారు. చంద్రగిరిలో జాతీయ క్రీడా ప్రాంగణంలా అత్యాధునిక సదుపా యాలతో ఇండోర్ స్టేడియం ఏర్పాటు చేస్తాం. అన్ని రకాల క్రీడాకారులకు ఈ ఇండోర్ స్టేడియం అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకుంటాం.

నియోజకవర్గంలోని మిగతా మండలాలలో కూడా క్రీడాకారులకు ప్రత్యేక స్థలం కేటాయించి సౌకర్యాలు కల్పిస్తామని తెలిపారు. ఇండోర్ స్టేడియం పనులు డిసెంబర్ నెలలో పూర్తి చేయాలని నాని, రవి నాయుడు కాంట్రాక్టర్ కు కొన్ని సూచనలు సలహాలు ఇచ్చారు. జరుగుతున్న పనుల నాణ్యతను శాప్ చైర్మన్ రవి నాయుడు తో కలిసి పరిశీలించారు. ఇండోర్ స్టేడియానికి కీర్తిశేషులు నారా రామ్మూర్తి నాయుడు పేరు పెట్టనున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో కూటమి ప్రభుత్వం నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

సామాజిక, ఆధ్యాత్మిక సేవలో తరించండి: ఈవో

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: సామాజిక, అధ్యాత్మిక సేవా కార్యక్రమా లలో స్కౌట్స్ అండ్ గైడ్స్ విధిగా పాల్గొనాలని శ్రీకాళహస్తీశ్వరాలయ ఈవో బాపిరెడ్డి కోరారు. భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ 75వ ఫౌండేషన్ డే సెలబ్రేషన్స్ లో భాగంగా జిల్లా రోవర్ కార్యాలయ కమీషనర్ టి. రమేష్ బాబు, జిల్లా ట్రైనింగ్ కమీషనర్ జి. వెంకటేశ్వర్లు, రాష్ట్ర సహాయ కార్యనిర్వాహక కమీషనర్ కోటేశ్వరరావు ఈవో బాపిరెడ్డి ను కలసి ఫౌండేషన్ స్టిక్కరు, మెమెంటో ను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీకాళహస్తి ఆలయంలో గత 30 సంవత్సరాలుగా మహశివరాత్రి బ్రహ్మోత్సవాలలో భక్తులకు సేవలందిస్తున్నట్లు ఈవోకు వివరించారు. ఈ కార్యక్రమంలో స్కౌట్ మాస్టర్లు మహేంద్ర, అజారుద్దీన్, విద్యాసాగర్, మణికంఠ, సుబ్రహ్మణ్యం, ధనుష్ తదితరులు పాల్గొన్నారు.

యూరియా పంపిణీ

విశాలాంధ్ర-గూడూరు: ప్రతి రైతుకు రబీ సిజన్లో యూరియాను అందించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని తిరుపతి పార్లమెంట్ తెలుగు మహిళ జిల్లా ప్రధాన కార్యదర్శి మట్టం శ్రావణి రెడ్డి పేర్కొన్నారు. గూడూరు మండల పరిధిలోని చెన్నూరు గ్రామంలో రైతులకు యూరియాను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతుకు ఎకరానికి ఒక బస్తా చొప్పున యూరియాను రైతులకు పంపిణీ చేయడం జరిగింది అన్నారు. చెన్నూరు గ్రామానికి 400 బస్తాలు యూరియా వచ్చిందన్నారు. ప్రతి రైతు యూరియాను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో 24 సొసైటీ చైర్మన్ కరుణాకర్ రెడ్డి, ఏ.ఎం.సి డైరెక్టర్ శ్యామల, ఇందుకూరు శ్రీకాంత్ రెడ్డి, ఏ.డి. గోపీనాయక్, అల్లం కృష్ణయ్య పాల్గొన్నారు.

ప్రభుత్వం ఆస్తులపై హక్కులు కల్పిస్తున్నది

విశాలాంధ్ర-బుచ్చినాయుడు కండ్రిగ: మండలంలోని పుత్తేరి గ్రామంలో సోమవారం డిప్యూటీ ఎంపీడీవో రాజేష్ ఆధ్వర్యంలో పంచాయతీ కార్యదర్శి నాగార్జున్ సర్పంచ్ రామ్మూర్తి అధ్యక్షతన స్వామిత్వ గ్రామసభ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శి మాట్లాడు తూ స్వామిత్వ పథకం ద్వారా గ్రామంలో ఉన్న గ్రామకంఠం భూములపై సర్వహక్కులు కల్పించడా నికి గ్రామస్తులకు ఇది మంచి అవకాశమన్నారు. కూటమి ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకొని ఏళ్ల తరబడి పరిష్కారం కానీ ఆస్తులపై యాజమాన్య హక్కులు కల్పిస్తున్నదన్నారు. గత రెండు నెలలుగా గ్రామంలో సర్వే చేపట్టి యాజమాన్య హక్కులు కల్పించడం జరిగిందన్నారు.

ఆధార్ క్యాంపు ముగింపు: ఎంపీడీవో

విశాలాంధ్ర-బుచ్చినాయుడు కండ్రిగ: మండల కేంద్రంలో తాత్కాలికంగా ఏర్పాటు చేసిన ఆధార్ క్యాంప్ సెంటర్ ను నేటితో ముగిసినట్లు ఎంపీడీవో వెంకటరత్నమ్మ సోమవారం తెలిపారు. మండలంలో అధిక శాతం గిరిజనులు ఆధార్ నమోదు చేసుకోకపోవడంతో వారు పిల్లలకు జన్మదిన దృపత్రాలకు ఆటంకం కలగడంతో అత్యవసరంగా మండల కేంద్రం సచివాలయభవనం లో ఏర్పాటు చేయడం జరిగింది. అవసరమైన ప్రతి ఒక్కరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకున్నారు పని పూర్తికావడంతో ఆధార్ కేంద్రాన్ని ఎత్తివేస్తున్నామని వెల్లడించారు.

ప్రజా సమస్యలకు సత్వర పరిష్కారం చూపండి

తాసిల్దార్ కే నాగరాజు

విశాలాంధ్ర-కార్వేటినగరం: రెవెన్యూ సిబ్బంది అవినీతికి తావు లేకుండా సమస్యలను పరిష్కరించి అందరికీ అందుబాటులో ఉండాలని తాసిల్దార్ కే.నాగరాజు విఆర్వోలు, సర్వేయర్లకు సూచించారు. కలెక్టర్ ద్వారా పిటిషనర్లు దరఖాస్తు చేసుకున్న వినతి పత్రాలను గడువుకు ముందే ఫీల్డ్ ఎంక్వయిరీ చేసి వాటిని రీఓపెన్ కాకుండా పరిష్కరించాలని, పిజి ఆర్ఎస్ పిటిషన్ల పట్ల నిర్లక్ష్యం ప్రదర్శిస్తే అటువంటి వారికి మెమోలు జారీ చేస్తామని హెచ్చరించారు. ప్రస్తుతమున్న పిజిఆర్ఎస్ దరఖాస్తులను సత్వరమే పరిష్కరించడం కోసం తనతోపాటు అందరూ కలిసి సచివాలయాలకు, గ్రామాలకు టీం గా వెళ్లి పిటిషనర్లు మరియు ప్రతివాదులతో మాట్లాడి అక్కడికక్కడే సమస్యలు సత్వరమే పరిష్కరించి ప్రజలు కార్యాలయం చుట్టూ తిరగకుండా చర్యలు చేపట్టాలని తెలియజేశారు. రీ సర్వే ఆన్లైన్ సబ్ డివిజన్ మరియు జాయింట్ ఎల్పీఎంలను గుర్తించి వాటిని కూడా పరిష్కరించాలన్నారు. ఈ సమావేశంలో డిప్యూటీ తాసిల్దార్ లోకేష్ యాదవ్ సర్వేయర్ మార్ కొండయ్య, రెవెన్యూ ఇన్స్పెక్టర్ టి.నరసింహులు, వీఆర్వోలు, సర్వేయర్లు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేచే తెదేపా క్యాలండర్ ఆవిష్కరణ

విశాలాంధ్ర-వి.కోట: మండల తెలుగు యువత అధ్యక్షుడు ఆర్. ధీరజ్ మండల తెలుగుదేశం పార్టీ 2026 నూతన క్యాలండర్ ను స్థానిక శాసనసభ్యులు ఎన్.అమర్నాథరెడ్డి చేతుల మీదుగా ఆవిష్కరించారు. స్థానిక పియంఆర్ కళ్యాణ మండపంలో జరిగిన పార్టీ కార్యక్రమంలో తెలుగు యువత అధ్యక్షుడు ఆర్. ధీరజ్ ప్రత్యేకంగా ముద్రించిన 2026వ సంవత్సర నూతన క్యాలండర్ ను పార్టీ నాయకులు, కార్యకర్తలకు అందజేశారు. అనంతరం వి.కోట మేజర్ పంచాయతీలోని ప్రతి ఇంటికి క్యాలండర్లను పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఉడా చైర్మన్ డా. బి.ఆర్.సురేష్ బాబు, రాష్ట్ర వేర్ హౌసింగ్ బోర్డు డైరెక్టర్ రంగనాథ్, సింగిల్ విండో చైర్మన్ నారాయణ స్వామి, నూతన మండల పార్టీ అధ్యక్షులు బి.ఆర్.రాంబాబు నాయుడు, పలమనేరు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ రామచంద్ర నాయుడు, పలమనేరు బాలాజీ సూపర్ బజార్ అధ్యక్షులు ఆర్వీ సుభాష్, చౌడప్ప, ఎస్.ఎ.ఇక్బాల్, సామిల్ సుబ్బన్నతో పాటు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజాగళం అందెశ్రీ మృతికి తిరసం నివాళి

విశాలాంధ్ర-తిరుపతి: ప్రముఖ వాగ్గేయకారుడు, ప్రజాస్వామ్య వాది, తెలంగాణ రాష్ట్ర గీత రచయిత, మాయమవుతున్నాడమ్మ మనిషి గేయంతో తెలుగువారి మనసు దోచుకున్న ప్రజా గళం అందెశ్రీ (అందె ఎల్లయ్య) మృతి తెలుగు జాతికి తీరని లోటని తిరుపతి జిల్లా రచయితల సంఘం తీవ్ర విచారం వ్యక్తం చేసింది. అందెశ్రీ కుటుంబానికి తమ ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేసింది. అందెశ్రీ భౌతికంగా దూరమైనా, వారి పాట తెలుగు వారి నోట నిరంతరము ప్రతిధ్వనిస్తుందని ప్రకటనలో తెలిపారు. ఈ మేరకు తిరుపతి జిల్లా రచయితల సంఘం గౌరవాధ్యక్షులు ఆచార్య గార్లపాటి దామోదర నాయుడు, అధ్యక్షులు డాక్టర్ సాకం నాగరాజ, కార్య నిర్వహక అధ్యక్షులు తోట వెంకటేశ్వర్లు, కార్యదర్శి డాక్టర్ మన్నవ గంగాధర ప్రసాద్, డాక్టర్ నెమిలేటి కిట్టన్న, యువశ్రీ మురళి, వాకా ప్రసాద్, పేరూరు బాలసుబ్రమణ్యం, ఆకుల మల్లేశ్వరరావు ఒక ప్రకటనలో అందెశ్రీ మృతికి తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు.

వృద్ధులకు అన్నదానం

విశాలాంధ్ర-కార్వేటినగరం: కార్వేటి నగరంలోని వృద్ధా శ్రమంలో వృద్ధులకు కార్వే టినగరం సర్కిల్ ఇన్స్పెక్టర్ హనుమంతప్ప, వారి కవల పిల్లలు వశిక మీనా, విశిక మీనా పుట్టినరోజు సంద ర్భంగా సోమవారం అన్నదానంతో పాటు, స్వీట్లు పండ్లు పంపిణీ చేశారు. వృద్ధులందరూ ఆరోగ్యకరంగా ఉండాలంటూ పిలుపునిచ్చారు. ఇదే విధంగా ప్రతి ఏడాది వృద్ధులకు అన్నదానం ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు.

పీజీఆర్ఎస్కు 36 వినతులు

విశాలాంధ్ర-తిరుపతి: నగరపాలక సంస్థ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికకు 36 వినతులు వచ్చాయని డిప్యూటీ కమిషనర్ అమరయ్య తెలిపారు. సోమవారం తిరుపతి నగరపాలక సంస్థ కార్యాలయంలో డయల్ యువర్ కమిషనర్, ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 24 మంది కార్యాలయంకు నేరుగా వచ్చి వినతులు సమర్పించగా, 12 మంది ఫోన్ ద్వారా తమ సమస్యలు తెలిపారు. వినాయక నిమజ్జనం అనంతరం మిగిలిన విగ్రహాలు, వ్యర్థాలు తొలగించాలని, భూగర్భ డ్రైనేజి పొంగి పొర్లుతున్నది పరిష్కరించాలని, ఎన్.జి.వో. కాలనీ లో చెట్లు పెరిగి పాముల బెడద ఎక్కువగా ఉందని, బండారు కాలనిలో మా ఇంటి వద్ద ఏర్పాటు చేసిన గార్బేజ్ పాయింట్ తొలగించాలని, చింతల చేను, ఎరుకుల కాలనీ స్మశానవాటికకు ప్రహరీ గోడ నిర్మించాలని, హతీరాంజీ కాలనీ నిబంధనలకు విరుద్ధంగా జరుగుతున్న నిర్మాణలను ఆపాలని, భూపాల్ హౌసింగ్ కాలనిలో ఉన్న పార్కుని అభివృద్ధి చేయాలని, రైతుబజార్ వద్ద రోడ్డు పై కూరగాయల వ్యాపారాలు అరికట్టాలని, రాజీవ్ గాంధీ కాలనిలో రోడ్లపై గుంతలు పూడ్చాలని, దోమల నివారణకు మందులు చల్లాలని, జగజీవన్ రామ్ పార్కు కమ్యూనిటీ హాల్ నందు ఇస్తానుసారం బాడుగలు వసూలు చేస్తున్నారు నియంత్రించాలని కోరారు. ఆయా సమస్యలను అధికారులకు పంపామని త్వరగా పరిష్కరించాలని డిప్యూటీ కమీషనర్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాంసుందర్, మునిసిపల్ ఇంజినీర్లు తులసి కుమార్, గోమతి, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, డిసిపీ ఖాన్, రెవిన్యూ అధికారులు సేతుమాదవ్, రవి, ఫైర్ ఆఫీసర్ శ్రీనివాసులు, వెటర్నరీ ఆఫీసర్ గుణశేఖర్, డి.ఈ.లు, ఏసీపీ లు, శానిటరీ సూపర్ వైజర్లు, తదితరులు ఉన్నారు.

సి.పి. బ్రౌన్ జయంతి వేడుకలు

విశాలాంధ్ర-బుచ్చినాయుడు కండ్రిగ: మండలంలోని కల్లివెట్టు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం ప్రధానోపాధ్యాయురాలు వాణి అధ్యక్షతన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు తెలుగు భాషోద్ధారకుడు సి.పి.బ్రౌన్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా తెలుగు ఉపాధ్యాయులు యువ శ్రీ మురళి మాట్లాడుతూ తెలుగు భాషా వ్యాప్తికి తన వంతు కృషి చేసిన ఆంగ్లేయులు సి.పి.బ్రౌన్ తెలుగు రచనలు, భాషాభివృద్ధిలో భాగంగా బ్రౌన్ సేకరించిన తెలుగు తాళపత్ర ప్రతులను పరిష్కరించి శుద్ధ ప్రతులను తయారు చేశారని తెలుగు భాషాభివృద్ధికి కృషి చేయడంలో భాగంగా బ్రౌన్ కడపలో ఒక భవనం కూడా నిర్వహించాలన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం బ్రౌన్ జయంతిని రాష్ట్ర ప్రభుత్వ అధికారిక కార్యక్రమం నిర్వహించడం శుభపరిణామం అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సురేష్ బాబు, లక్ష్మయ్య, జగన్నాధం సుజన, మాధవీలత, రమేష్, దాసు విద్యార్థులు పాల్గొన్నారు.

స్కిమ్స్‌లో తరగతులు ప్రారంభం

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: మండలంలోని కాపుగున్నేరి వద్ద ఉన్న స్కిమ్స్ కళాశాలలో సోమవారం తరగతులను ప్రారంభించారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ మిద్దెల హరి మాట్లాడుతూ విద్యార్థులు తరగతులకు సక్రమంగా హాజరై నైపుణ్యాలతో పాటు నైతికవిలువలను పెంపొందించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ శ్రీకుమార్. అతిథులు రఘురామిరెడ్డి, సత్యనారాయణరావు. అన్వర్‌ఖాన్, చంద్రశేఖర్, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

నిత్యాన్నదాన పథకానికి విరాళాలు

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తీశ్వరాలయ ఆద్వర్యంలో నిర్వహించే నిత్యాన్నదాన పథకానికి సోమవారం పలువురు భక్తులు విరాళాలు అందజేశారు. అందులో భాగం గా పట్టణానికి చెందిన స్వర్ణలత కుటుంబసభ్యులు రూ.1లక్ష, తిరుపతికి చెందిన అమ్మాణి కుటుంబ సభ్యులు రూ.50వేలు అందజేశారు. ఈసొమ్మును ఆలయ అదికారులు స్వీకరించి దాతలకు కృతజ్ఞతలు తెలిపారు. స్వామి అమ్మవార్ల దర్శన ఏర్పాట్లు చేశారు. దర్శనానంతరం వేదపండితులు వారిని ఆశీర్వదించి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

న్యాయవాదిపై హత్యా ప్రయత్నం చేసిన వ్యక్తిని శిక్షించాలి

విశాలాంధ్ర-సత్యవేడు: పుత్తూరు న్యాయవాదిపై హత్య ప్రయత్నం చేసిన వ్యక్తిని శిక్షించాలంటూ స్థానిక బార్ అసోసియేషన్ సభ్యులు నిరసన వ్యక్తం చేశారు. సోమవారం సత్యవేడు జ్యుడీషియల్ కోర్టు ఎదుట న్యాయవాదులు నిరసనకు దిగారు. ఈ సందర్భంగా న్యాయవాది గోపీనాథ్ మాట్లాడుతూ పుత్తూరు కోర్టు ప్రాంగణంలో న్యాయవాది రాజశేఖర్‌పై ఒక క్లైంట్ హత్య ప్రయత్నానికి పూనుకున్నట్టు ఆరోపించారు. నిరసన కార్యక్రమంలో న్యాయవాదులు పిడి వెంకటేశులు (మధు), మునిశేఖర్, రాజ, చంద్రశేఖర్, జ్ఞానయ్య, మధుసూదన్ వినోద్, మహేష్, విగ్నేష్, అజిత్, వేలు, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

మనోబంధు పోస్టర్ ఆవిష్కరణ

మానసిక రోగుల రక్షణ, పునరావాసమే లక్ష్యం

విశాలాంధ్ర-తిరుపతి కలెక్టరేట్: రహదారులపై తిరుగుతున్న మానసిక రోగులను రక్షించి, పునరావాసం కల్పించడమే మనోబంధు కార్యక్రమ ప్రధాన లక్ష్యమని జిల్లా కలెక్టర్ డా.ఎస్. వెంకటేశ్వర్ తెలిపారు. సోమవారం జిల్లా కలెక్టరేట్‌లో మనోబంధు కార్యక్రమ పోస్టర్‌ను ఏపీ రెడ్‌క్రాస్ సొసైటీతో కలిసి కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో రెడ్‌క్రాస్ చైర్మన్ డా.దగ్గుమాటి శ్రీహరిరావు, జిల్లా కార్యదర్శి డా.జి.ప్రథీత్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. బాలకృష్ణ నాయక్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.., రాష్ట్రవ్యాప్తంగా మనోబంధు ఫౌండేషన్ మానసిక రోగులను గుర్తించి, కడప పునరావాస కేంద్రానికి తరలించి చికిత్స, మానసిక, సామాజిక సహాయం అందిస్తోందని తెలిపారు. ఆరోగ్యం మెరుగుపడిన తరువాత వారిని కుటుంబ సభ్యుల వద్దకు లేదా సమాజంలోకి తిరిగి చేరేలా చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. బలహీన వర్గాల జీవన గౌరవాన్ని పునరుద్ధరించే దిశలో ఇది అర్థవంతమైన అడుగని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ సొసైటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ప్రతి వారం కలెక్టరేట్ చుట్టూ ప్రదక్షిణలు

న్యాయం కోసం వృద్ధ దంపతుల ఆవేదన

విశాలాంధ్ర-తిరుపతి కలెక్టరేట్: తొట్టంబేడు మండలం, కృష్ణాపురం గ్రామానికి చెందిన వృద్ధ దంపతులు వీరస్వామి, ఆయన భార్య తమ భూమి వివాద పరిష్కారం కోసం గత కొన్నినెలలుగా ప్రతి సోమవారం కలెక్టరేట్లో నిర్వహించే ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్) కోసం కలెక్టరేట్‌కి ప్రతి వారం ప్రదక్షిణలు చేస్తూ న్యాయం కోసం విజ్ఞప్తి చేస్తున్నారు. బాధితుడు వీరస్వామి తెలిపిన వివరాల ప్రకారం, సుమారు 40 సంవత్సరాల క్రితం ప్రభుత్వం తొట్టంబేడు మండలం, శ్రీకృష్ణపురం గ్రామంలో వారికి భూమి కేటాయించి పట్టా, పాస్‌బుక్ మంజూరు చేసిందని, జిల్లా సర్వేయర్ సర్వే నిర్వహించగా, 1బి హిస్టరీ, 10(1) అడంగల్, సాగు హిస్టరీ, సర్వేయర్ నివేదికలు, కోర్టు పత్రాలు, కరెంట్ కనెక్షన్ కాపీలు తదితర పత్రాలు తమ వద్ద ఉన్నాయని తెలిపారు. అయితే, గత ఆరు నెలలుగా ముగ్గురు వ్యక్తులు దౌర్జన్యంగా వ్యవహరిస్తూ ఆ భూమిని అక్రమంగా దున్నేస్తున్నారని వృద్ధ దంపతులు వాపోయారు. ఈ విషయంపై తట్టంబేడు ఎమ్మార్వో, కృష్ణాపురం వీఆర్వో, కలెక్టర్‌లకు అనేకసార్లు అర్జీలు ఇచ్చినా స్పందన రాకపోవడంతో వారు తీవ్ర నిరాశకు గురయ్యారు. స్థానిక అధికారులు లంచం తీసుకొని అక్రమదారులకే మద్దతు ఇస్తున్నారని వారు ఆరోపించారు. జిల్లా కలెక్టర్ బోర్డు పెట్టమని చెప్పినా స్థానిక అధికారులు ఇప్పటివరకు అమలు చేయలేదని, మా భూమి మా జీవనాధారం. మాకు న్యాయం చేయండి, మా భూమిని కాపాడండి అంటూ వృద్ధ దంపతులు కన్నీటి పర్యంతమయ్యారు.

ప్రధానమంత్రి మాతృత్వ సురక్షిత అభియాన్‌ను సద్వినియోగం చేసుకోండి

విశాలాంధ్ర-బుచ్చినాయుడు కండ్రిగ: గర్భవతులు ప్రతి నెల 9, 10 వ తేదీ లలో ప్రధానమంత్రి మాతృత్వ సురక్షిత అభియాన్ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం అధికారి సి.హెచ్.ఓ వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సోమవారం వైద్యాధికారి మురళీధర్ రెడ్డి ఆధ్వర్యంలో గర్భవతులకు అవసరమైన రక్త పరీక్షలు వ్యాక్సిన్, ఐరన్ మాత్రలు పరీక్షలు సలహాలు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి గర్భవతి ప్రతి నెల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో హెచ్.బి హెచ్.ఐ.వి పరీక్షలు, వయసు పరీక్షలు, టి.బి స్క్రీనింగ్, పరీక్షలు మరియు సిఫిలిస్ పరీక్షలు కచ్చితంగా చేయించుకోవాలన్నారు. గర్భవతులకు ప్రమాదకర పరిస్థితి ఎదురైతే శ్రీకాళహస్తి ఏరియా ఆసుపత్రికి అత్యవసర పరిస్థితులలో తిరుపతికి సిఫారిసు చేయడం జరుగుతుంది. ప్రతి ఒక్కరూ హాస్పిటల్లోనే కాన్పు జరుపుకోవాలన్నారు. గర్భవతులు కచ్చితంగా ఆరోగ్య కేంద్రం సిబ్బంది సలహాలు తీసుకోవాలని వెల్లడించారు.ఈకార్యక్రమంలో ఆరోగ్య సిబ్బంది. ఆశలు, ఏఎన్ఎంలు, ఎంఎల్ హెచ్ఓలు పాల్గొన్నారు.

వేణుగోపాల్ రెడ్డి మృతికి ఎమ్మెల్యే సంతాపం

విశాలాంధ్ర-పెద్దపంజాణి: మండలంలోని నేలపల్లి గ్రామానికి చెందిన వేణుగోపాల్ రెడ్డి మృతికి పలమనేరు శాసన సభ్యులు అమరనాథ రెడ్డి, ఆయన సతీమణి రేణుకరెడ్డి దంపతులు తమ సంతాపాన్ని తెలిపారు. జిల్లా తెలుగు యువత అధికార ప్రతినిధి రోజా రెడ్డి సోదరుడు వేణుగోపాల్ రెడ్డి సోమవారం మధ్యాహ్నం గుండెపోటుతో ఆకస్మికంగా మృతి చెందారు. దీంతో విషయం తెలుసుకున్న వారు మండల టీడీపీ నాయకులుతో కలసి నేలపల్లి గ్రామానికి చేరుకొని వేణుగోపాల్ రెడ్డి భౌతిక కాయానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా రోజా రెడ్డి కుటుంబీకులను వారు పరామర్శించారు. ఈ సంతాప కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రాజన్న, మురహరి రెడ్డి, సుధాకర్ రెడ్డి, శ్రీరాములు, నాగిరెడ్డి, కృష్ణా రెడ్డి, చెంగారెడ్డి, చలపతి, హరి, రుద్రమూర్తి నాయుడు, గణేష్, భాను ప్రతాప్ రెడ్డి, ఆది నారాయణ, మణి తదితరులున్నారు.

కాంగ్రెస్ జిల్లాస్థాయి సమీక్ష సమావేశం

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: తిరుపతి జిల్లా డిసిసి అధ్యక్షు లు బాల గురవం బాబు అధ్యక్షతన, జిల్లా కార్యదర్శి ఇళయరాజా ఆధ్వర్యంలో నాగలాపురంలో సోమవారం జిల్లా స్థాయి సమీక్ష సమావేశం జరిగింది. పీసీసీ నాయకులు, జిల్లా నాయకులు నియోజకవర్గ నాయకులు మండల నాయకులు పాల్గొన్నారు. బాలగురవం బాబు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ సంస్థాగత నిర్మాణంలో భాగంగా నేడు జిల్లాస్థాయి సమీక్ష సమావేశం నిర్వహించామని ఓట్ చోర్ గద్దిచోడ్ ప్రజాభిప్రాయ సంతకాల సేకరణలో భాగంగా అత్యధికంగా సంతకాల సేకరణ చేపట్టిన వారిని అభినందిస్తూ వారిని సత్కరించారు. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి మండల అధ్యక్షులు సురేంద్ర రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

అందని యూరియా.. పత్తాలేని సిబ్బంది

విశాలాంధ్ర-వరదయ్యపాలెం: సత్యవేడు నియోజకవర్గం తిరుపతి జిల్లావరదయ్యపాలెం మండలం మరదవాడ సచివాలయం పరిధిలోని రైతులు నాలుగు రోజులుగా ఇదిగో ఇస్తాం అదిగో ఇస్తాం అంటున్నారు తప్ప పట్టించుకొనే అధికారి ఎవరు లేరు.. కనీసం రైతుల పట్ల మానవత్వం మర్యాద లేకుండా వ్యవసాయ అధికారులు చేస్తున్న తీరు ఆశ్చర్యంగా ఉంది. మమ్మల్ని రైతులు అనుకుంటున్నారో లేక దోపిడి దొంగల లాగా ఉన్నామో అర్థం కావడం లేదని వాపోతున్న మరదవాడ గ్రామ రైతులు... అడిగితే సిబ్బంది లేదు మీకు దిక్కున్న చోట చెప్పుకోండి అంటూ వ్యవహరిస్తున్న తీరు ప్రభుత్వానికి చెడ్డ పేరు తీసుకురావాలనే సంకేతాలతో వ్యవసాయ అధికారులు వ్యవహరిస్తున్న తీరు గత ప్రభుత్వం మత్తులో ఉన్నారా అనే లాగా ఉంది. ఇలాగే కొనసాగితే రైతు

సోదరులం అందరం కలిసి మండల, జిల్లా స్థాయిలో ధర్నా చేయవలసి వస్తుందని రైతులు హెచ్చరించారు.

మృత్యుంజయస్వామికి ప్రత్యేక పూజలు

విశాలాంధ్ర- శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తీశ్వరాలయంలోని మృత్యుంజయస్వామికి సోమవారం శాస్త్రోక్తంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముందుగా గణపతిపూజ, కలశ స్థాపన పూజలు చేశారు. అనంతరం స్వామివారికి చందనం, నారికేళ్ల, పసుపు, కుంకుమ, విభూధి వంటి వాటితోఅభిషే కాలు చేశారు. అనంతరం సుందరంగా అలంకరించారు. భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొని స్వామిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ అ్యధికారులు, వేదపండితులు తదితరులు పాల్గొన్నారు.

ద్విచక్ర వాహనాలను తనిఖీ చేసిన పోలీసులు

విశాలాంధ్ర-రేణిగుంట: తిరుపతిలో జరిగిన చైన్ స్నాచింగ్ ఘటనతో అప్రమత్తమైన రేణిగుంట పోలీసులు సోమవారం స్థానిక ఎన్టీఆర్ సర్కిల్ వద్ద ఎస్ఐ నాగరాజు ఆధ్వర్యంలో ద్విచక్ర వాహనాలను తనిఖీ చేశారు.

రహదారిపై ప్రమాదకర గుంత

విశాలాంధ్ర-పిచ్చాటూరు: పిచ్చాటూరు మండలం రామగిరి సమీపంలో ఇటీవల కురిసిన వర్షాలకు జాతీయ రహదారిపై ఏర్పడిన గుంతలు ప్రమాదాలకు నిలయంగా మారాయి. తిరుపతి - చెన్నై రహదారి కావడంతో వందల సంఖ్యలో వాహనదారులు,స్కూల్ బస్సులు రాకపోకలు సాగిస్తుంటారు. రాత్రి వేళలో అయితే వాహన చోదకులు తెలియక గుంతలో పడి ప్రమాదాలు జరుగుతున్నాయి. ఈ రహదారిపై ఏర్పడిన గుంతను పూడ్చి ప్రమాదాలు జరగకుండా చూడాలని స్థానికులు, వాహనదారులు కోరుతున్నారు.

లేబర్ వెల్ఫేర్ బోర్డ్ డైరెక్టర్గా విశ్వనాథ్ నాయుడు

విశాలాంధ్ర-శాంతిపురం : శాంతిపురం మండలానికి చెందిన టిడిపి నేత విశ్వనాథ్ నాయుడు లేబర్ వెల్ఫేర్ బోర్డ్ డైరెక్టర్గా ఎంపిక అవడం జరిగినది.రాష్ట్రంలో మరో 10 కార్పొరేషన్లకు ప్రభుత్వం నూతన కమిటీలను నియమిస్తూ ఉత్తర్వులు జారీచేసింది.ఈ పదవి తమకు రావడం ఎంతో ఆనందదాయకమని ఈ పదకి తమకు రావడానికి తోడ్పడిన నియోజకవర్గ పెద్దలకు సీఎం నారా చంద్రబాబు నాయుడుకు మంత్రి నారా లోకేష్కి విశ్వనాథ్ నాయుడు ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలియజేశారు. ఆయన నియామకం పట్ల టిడిపి నేతలు హర్షం వ్యక్తం చేశారు.

సర్పంచ్ రేసులో ఆర్.ధీరజ్

ఎమ్మెల్యే ఆశీస్సులు మెండు

విశాలాంధ్ర- వి.కోట: రాష్ట్రంలో జనవరిలో స్థానిక సంస్థల ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో మండల కేంద్రమైన వి. కోట మేజర్ పంచాయతీకి కూటమి ప్రభుత్వం తరపున యువత ఉరకలేస్తూ నువ్వా నేనా అనే రీతిలో ఎవరి ప్రయత్నాల్లో వారు వారి అంచనాలతో ముందుకెళుతున్నారు. అధికారికంగా 5 వేలకు పైగా గృహాలు సుమారు 24 వేలకు పైగా జనాభా గల మేజర్ పంచాయతీ కి ఆదాయ వనరులు ఓ మోస్తరు లో వస్తుంటాయి. అభివృద్ధి చేయాలంటే ఎంతైనా చేయొచ్చు అనే ఉత్సాహంగా పరిపాలన చేయొచ్చు. కాబట్టే మేజర్ పంచాయతీకి సర్పంచ్ గా పనిచేసేందుకు చాలామంది పోటీ పడుతుంటారు. అయితే గెలుపూ అంత సులభమేమీ కాదు. వి. కోట మేజర్ పంచాయతీని దశాబ్దాల కాలాలు పాటు టీడీపీ నాయకులే ఏలుతూ వచ్చారు. 2000 వ సంవత్సరం నుండి 2020 వరకు తెలుగు దేశం పార్టీ కి చెందిన వారే సర్పంచులు గా కొనసాగారు. మధ్యలో కొంత కాలం ప్రత్యేక అధికారుల పాలన జరిగినా వారే కొనసాగారు. కాగా అప్పటికే రాష్ట్రంలో వైసీపీ అధికారంలోకి రావడం తో మొట్టమొదటి సారిగా వి. కోట మేజర్ పంచాయతీ పై వైకాపా జెండా రెపరెపలాడింది. అదే ఊపులో ఓ వైపు వైకాపా సర్పంచ్ హయాంలో జరిగిన అభివృద్ధి నినాదంతో మళ్లీ బరిలో ఉంటుండగా. అదే క్రమంలో ప్రస్తుతం టీడీపీ కూటమిగా ఏర్పడి గెలిచి అధికారంలోకి రావడంతో మళ్లీ పంచాయతీని కైవసం చేసుకోవాలనే పట్టుతో తెలుగు దేశం పార్టీ తెలుగుయువత గట్టి ప్రయత్నాలు చేస్తున్నట్లు కనిపిస్తోంది. అయితే వి. కోట మేజర్ పంచాయతీ లోని రెండు ప్రధాన వర్గాల ఓటర్లు సర్పంచుల తలరాతలు మార్చే శక్తులుగా కలిగిఉన్నాయి. ఈ సారి జరిగే ఎన్నికలు అభివృద్ధి వైపా లేక అధికార ప్రభుత్వం వైపా అనేది వేచి చూడాలి. ఇదిలా ఉంటే అధికార కూటమి ప్రభుత్వం వైపు నుండి మండల తెలుగు యువత అధ్యక్షుడు ఆర్. ధీరజ్ పేరు సర్పంచ్ అభ్యర్థి గా బలంగా వినవస్తోంది. 2014లో ప్రస్తుత రాష్ట్ర విద్యాశాఖ, ఐటీ మంత్రి నారా లోకేష్ ఆధ్వర్యంలో పార్టీలోకి అరంగేట్రం చేసిన ఆర్. ధీరజ్ ది రాజకీయ వారసత్వ కుటుంబము. అప్పట్లో సమితీలు ఏర్పడిన తొలి నాళ్లలోనే వారి తాత పి. యం. రామ్మూర్తి నాయుడు అప్పటి రామకుప్పం సమితీ ప్రెసిడెంట్ గా పనిచేశారు.

భవన నిర్మాణ కార్మిక సంక్షేమ చట్టాన్ని పునరుద్ధరించండి

విశాలాంధ్ర-పుత్తూరు : పుత్తూరు ఎంబి రోడ్డు సర్కిల్ నందు ఏఐటియుసి మండల అధ్యక్షులు గోపి ఆధ్వర్యంలో కరపత్రం విడుదల చేశారు . ఈ సందర్భంగా ఈ మహేష్ చంద్రబాబు మాట్లాడుతూ ప్రభుత్వం మీద భారం పడకుండా పార్లమెంటులో ప్రైవేటు బిల్లును ప్రవేశపెట్టి దేశంలో భవన నిర్మాణ కార్మిక సంక్షేమ చట్టాన్ని సాధించిన ఘనత . ఏఐటియుసికే దక్కిందన్నారు. ఈ రాష్ట్రంలో రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న కాలంలో 2007లో భవన నిర్మాణ కార్మిక సంక్షేమ చట్టాన్ని రాష్ట్రంలో అమలు జరిపించడం కోసం పెద్ద ఎత్తున పోరాడి సాధించింది. అయితే గతంలో తెలుగు దేశ ప్రభుత్వం నిన్న జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం భవన నిర్మాణ కార్మిక సంక్షేమ చట్టంలోని డబ్బులను ఇతర అవసరాలకు. ఆర్భాటాలకు మళ్లించడం వల్ల భవన నిర్మాణ కార్మిక సంక్షేమ చట్టాన్ని నీరుగార్చడం ద్వారా భవన నిర్మాణ కార్మికుల పెండింగ్ క్లైములు పరిష్కారం కాకుండా అనేక ఇబ్బందులు గత పది సంవత్సరాల కాలంగా భవన నిర్మాణ కార్మికులు ఎదుర్కొంటున్నారు. తెలుగు దేశ ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన హామీని మేనిఫెస్టోలో పెట్టిన అంశాన్ని అమలు చేయమని రాష్ట్రంలో సంక్షేమ చట్టాన్ని పునరుద్ధరించమని కోరుతున్నది పుత్తూరు డివిజన్ పరిధిలో ఉన్న మండలాలలో భవన నిర్మాణ కార్మికులకు ఇసుక దొరకక అనేక ఇబ్బందులు పడుతూ. పనులు దొరకక పస్తులతో జీవనం సాగించలేక వలసల బాటపడుతున్నారు. పుత్తూరు లో నవంబర్ 16 తేదీన జలపాలని ఈ మహాసభలలో భవన నిర్మాణ కార్మికులు పెద్ద ఎత్తున కదలి రావాలి అని మన సమస్యలపై చర్చించి తీర్మానాలు చేస్తామని వాటిని అమలు జరపటానికి ప్రణాళిక కూడా ఈ మహాసభల్లో చర్చించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం పుత్తూరు కార్యదర్శి. శరవణ, ఉపాధ్యక్షులు చంగయ్య, చంద్రశేఖర్, రామ్ తులసి, శ్రీనివాసులు, రమేష్, సుబ్రహ్మణ్యం, దేసయ్య తదితరులు పాల్గొన్నారు.

పశువులు కడిగేందుకు వెళ్లి ఇద్దరు యువకుల మృతి

విశాలాంధ్ర - రామకుప్పం : మండల పరిధిలోని కెంచన బళ్ళ పంచాయితీ కోట చేను గ్రామానికి చెందిన ఇద్దరు యువకులు గ్రామ సమీపంలో ఉన్న నీటికుంటలోకి వెళ్ళి పశువులు శుభ్రం చేసే క్రమంలో ప్రమాదవశాత్తు బురదలో ఇరుక్కు పోయిన సంఘటన చోటుచేసుకుంది స్థానికులు, పోలీసుల కధనం మేరకు మండల పరిధి లోని కెంచన బళ్ళ పంచాయతీ కోటచేనుకు కు చెందిన సుబ్బన్న కుమారుడు గోవిందరాజు సుమారు 31 సంవత్సరాలు, వీర్నమల పంచాయతీ కుల్లగానూరు గ్రామానికి చెందిన రామ్మూర్తి కుమారుడు సతీష్ 16 సంవత్సరాలు సోమవారం కోటచేను లోని తన అవ్వను చూసేందుకు వచ్చి ఉదయం 11 గంటల సమయంలో గ్రామ సమీపంలో ఉన్న నీటి కుంటలో పశువులను శుభ్రం చేసేందుకు వెళ్లారు ప్రమాదవశాత్తు కుంటలో ఇరుక్కుపోయి ప్రాణాలు కోల్పోవడం జరిగిందని పేర్కొన్నారు సంఘటనపై డిఎస్పి పార్థసారథి, రూరల్ సీఐ మల్లేష్ యాదవ్, ఎస్ఐ వెంకట మోహన్ లు తమ సిబ్బందితో కలిసి హుటాహుటిన సంఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాలను పోస్టు మార్టం నిమిత్తం కుప్పం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు

మీ సాయం మరువలేనిది..ఎమ్మెల్యే అమర్ కు కృతజ్ఞతలు తెలిపిన విద్యార్థిని

విశాలాంధ్ర- పెద్దపంజాణి : నిరుపేద కుటుంబానికి చెందిన తన ఉన్నత విద్యకు దోహదం చేసి మీరు చేసిన సాయం మరువలేనిదని ఓ విద్యార్థిని పలమనేరు ఎమ్మెల్యే అమరనాథ రెడ్డికు ఆనందభాష్పాలతో కూడిన కృతజ్ఞతలు తెలియజేసింది. పెద్దపంజాణి మండలం, రాయలపేట పంచాయతీ గుడ్లంవారిలోపల్లికి చెందిన కె. నారాయణ కుమార్తె, డాక్టర్ కె. యమున, ఎం.ఫార్మ్., పి.హెచ్.డి. ఈ మధ్యనే పూర్తి చేసింది. ఆమె కర్ణాటకలోని మైసూరులో ఉన్న జెఎస్ఎస్ అకాడమీ ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్ నుండి ఫార్మాస్యూటికల్ సైన్సెస్లో డాక్టరేట్ పూర్తి చేశారు. నిరుపేద కుటుంబానికి చెందిన ఈమె తన చదువు మధ్యలో ఆగిపోతుందేమోనన్న ఆందోళనతో ఉన్న సమయంలో పలమనేర్ ఎమ్మెల్యే అమరనాథ రెడ్డి ఆమెలో ఉన్న ప్రతిభను గుర్తించి సాయమందించారు. దాంతోపాటు ఆమె విద్యనభ్యసించిన కళాశాలలకు ప్రత్యేకంగా సమాచారం ఇచ్చి ఉన్నత చదువులకు దోహదపడ్డారు. దాంతో పాటు ఆమె ఉన్నత చదువులకు ఆయన ఇచ్చిన ప్రేరణాత్మక మాటలు మరియు బి.ఫార్మసీ పూర్తయ్యాక చేసిన సాయం హైదరాబాదులో ఇండస్ట్రియల్ ఉద్యోగం పొందడానికి దోహదపడి, భవిష్యత్తులో మరింత విజయాలను సాధించేలా ప్రోత్సహించాయి. దీంతో తన కుటుంబ సభ్యులతో కలిసి సోమవారం ఎమ్మెల్యేను వారి స్వగ్రామంలో ఆమె కలిసి కృతజ్ఞతలు తెలియజేశారు.

ఆంధ్రప్రదేశ్ మొదిలియార్ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ ధనపాల్‌కు సత్కారం

విశాలాంధ్ర-పుత్తూరు : నగరి నియోజకవర్గ ఎమ్మెల్యే గాలి భాను ప్రకాష్ ప్రతిపాదనలతో పుత్తూరు మున్సిపాలిటీ కు చెందిన ఎన్.ఎన్.ధనపాల్. గజమాల, శాలవాతో సత్కరించి ఆంధ్రప్రదేశ్ పద్మశాలి కార్పొరేషన్ డైరెక్టర్ గంజి మాధవయ్య రూరల్ పార్టీ అధ్యక్షులు వేపగుంట అరవ బాలాజీ, తడుకు సింగిల్ విండో చైర్మన్ కరుణ యాదవ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ బాబు నాయుడు, కోఆర్డినేటర్ ఈశ్వర్ యాదవ్, రూరల్ ప్రధాన కార్యదర్శి హేమంత్ కుమార్ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

తెలుగు భాషా రక్షణకు నడుంబిగించాలి

విశాలాంధ్ర-గంగవరం : సి.పి. బ్రౌన్ ను స్ఫూర్తిగా తీసుకొని ప్రతి ఒక్కరూ తెలుగు భాషా రక్షణకు నడుం బిగించాలని తెలుగు సాహిత్య సాంస్కృతిక సమితి అధ్యక్షులు పి. తులసినాథం నాయుడు కోరారు. సోమవారం కళామందిరంలో బ్రౌన్ జయంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన జీతాన్ని, జీవితాన్ని తెలుగు భాష కొరకే వెచ్చించిన బ్రౌన్ ను తెలుగు ప్రభుత్వాలు ఆదర్శంగా తీసుకొని భాషా రక్షణకు చర్యలు తీసుకోవాలన్నారు. బ్రౌన్ జయంతిని ప్రభుత్వం నిర్వహించడం అభినందనీయమని, అదే స్థాయిలో భాషా రక్షణకు పూనుకున్నప్పుడే బ్రౌన్ కు నిజమైన నివాళి అన్నారు.ఈ సందర్భంగా విద్యార్థులకు వక్తృత్వ పోటీలు నిర్వహించి త్రివేణి,నాగహర్షిత,ఝాన్సీలకు బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో సంస్థ కార్యదర్శి పుష్ప,మాధవరెడ్డి, జొన్నవిత్తుల శ్రీరామచంద్రమూర్తి, చంద్రశేఖరయ్య, భాస్కర రామారావు,సాహిత్య, ప్రమీల తదితరులు పాల్గొన్నారు.

ఆగి ఉన్నలారీని ఢీకొని వ్యక్తి మృతి

విశాలాంధ్ర-పూతలపట్టు : పూతలపట్టు మండలం రంగంపేట క్రాస్ ఓవర్ బ్రిడ్జి వద్ద ఆగి ఉన్న లారీని ఢీకొని వ్యక్తి మృతి చెందాడు. తిరుపతి జిల్లా డివి సత్రం మండలం టీ కండ్రికకు చెందిన వి ప్రభాకర్ 42 సోమవారం వేకువ జామున శ్రీ కాళహస్తి నుండి స్కూటర్లో వేలూరు కు బయలుదేరాడు. రంగంపేట క్రాస్ బ్రిడ్జి పైన ఆగి ఉన్న లారీని వేగంగా వచ్చి స్కూటర్‌తో ఢీకొనడంతో వి ప్రభాకర్ అక్కడికక్కడే మృతి చెందాడు మృతదేహాన్ని చిత్తూర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి నా పూతలపట్టు సి ఐ కృష్ణమోహన్ దర్యాప్తు చేసి కేసు నమోదు చేశారు .

జాతీయ సాహిత్య పురస్కారం అందుకున్న పలమనేరు బాలాజి

విశాలాంధ్ర-పలమనేరు : ఖమ్మం జిల్లా ప్రజా పరిషత్ సమావేశ మందిరంలో ఆదివారం రాత్రి జరిగిన సాహిత్య కార్యక్రమంలో 2025 ఖమ్మం ఈస్తటిక్స్ జాతీయ సాహిత్య పురస్కారాన్ని ప్రముఖ సాహితీవేత్తలు డాక్టర్ లంకా శివరామ ప్రసాద్, డాక్టర్ రవి మారుత్ , మువ్వా శ్రీనివాసరావు, కన్నెగంటి వెంకటయ్య చేతుల మీదుగా కవి రచయిత పెద్దపంజాణి ఎంపీడీవో పలమనేరు బాలాజీ అందుకున్నారు.జాతీయ స్థాయిలో నిర్వహించిన పోటీలకు వచ్చిన తొంభై కవిత్వ సంపుటాలలో పలమనేరు బాలాజి రాసిన "లోపలేదో కదులుతున్నట్టు" కవితా సంపుటి 40 వేల రూపాయల ప్రధాన అవార్డు కు ఎంపికైన సందర్భంగా కవిని ఖమ్మంలో ఘనంగా సత్కరించారు.మనిషిని అర్థం చేసుకొని, మనసును శుద్ధి చేసుకుని,శాంతిగా ఓర్పుగా, మంచిగా, ప్రశాంతంగా, స్నేహపూర్వకంగా జీవించడమే ముఖ్యమని పలమనేరు బాలాజి కవిత్వం చెబుతుందని వక్తలు అభిప్రాయపడ్డారు. మానవ సంబంధాల చిత్రణ ద్వారా మెరుగైన మానవ సమాజ నిర్మాణం కోసం నిరంతరం తపించడమే తన కవిత్వం అని ఈస్తటిక్స్ నిర్వహకులు , ప్రముఖ కవి, విద్యావేత్త , సామాజిక కార్యకర్త డాక్టర్ రవి మారుత్ అన్నారు.కథ కవిత్వం నవల, విమర్శ ద్వారా తెలుగు సాహితీరంగానికి మూడున్నర దశాబ్దాలుగా తన రచనల ద్వారా విలువైన సాహిత్యాన్ని బాలాజి అందించారని, అంతర్జాతీయ స్థాయిలో పలు పురస్కారాలను ఆయన అందుకోవటం అందుకు నిదర్శనం అని సాహితీవేత్తలు ప్రశంసించారు.ఈ కార్యక్రమంలో ప్రముఖ సాహితీవేత్తలు ప్రసేన్, ప్రతిమ, సీతారాం, వంశీకృష్ణ, కుప్పిలి పద్మ, డాక్టర్ వెల్దండి శ్రీధర్, మువ్వా జయశ్రీ, ఝాన్సీ పాపుదేశి, ఒమ్మి రమేష్ బాబు, ముని సురేష్ పిళ్లై,శ్రీ ఊహ ,కడలి, ప్రగతి,దేశరాజు ,కేంద్ర సాహిత్య అకాడమీ యువ పురస్కార గ్రహీత తగుళ్ల గోపాల్,జి.ఉమా మహేశ్వర రావు, కె.వి.మేఘనాథ రెడ్డి,తోట సుభాషిణి, రహీముద్దీన్, కపిల రాం కుమార్, తదితరులు పాల్గొన్నారు.

"పౌష్టికాహారమ్ గర్భిణీలకు ఎంతో అవసరం - డాక్టర్ శాలిని"

విశాలాంధ్ర -బైరెడ్డిపల్లి : బైరెడ్డిపల్లి మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు సోమవారం పౌష్టికాహార అవసరం గురించి గర్భిణీలకు అవగాహన కార్యక్రమాన్ని డాక్టర్ విజయ చందర్,డాక్టర్ శాలిని ల ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగినది.ఈ సందర్భంగా పౌష్టికాహారం ఎంతో అవసరమని గుడ్లు కూరగాయలు ఆకుకూరలు పాలు వంటి వాటిలలో మాంసపుత్రులు ఎక్కువగా ఉంటాయని అవి తల్లి బిడ్డ యొక్క పెరుగుదలకు ఎంతో తోడ్పడుతాయని పౌష్టికాహార లోపం ఉన్నట్లయితే కాన్పు సమయంలో ఇబ్బందులు పడవలసి ఉంటుందని,అంగన్వాడీ కేంద్రాలలో ఇచ్చేటటువంటి పౌష్టికాహారాన్ని కూడా తప్పనిసరిగా తీసుకోవాలని ఈ సందర్భంగా తెలియజేశారు. డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేటర్ మాట్లాడుతూ వ్యాయామం యోగ చేయడం వలన శారీరక మానసిక ప్రశాంతత దొరుకుతుందని మనకు దొరికేటటువంటి కూరగాయలు ఆకుకూరలలో మంచి ఆరోగ్యవంతమైన పౌష్టికాహారం దొరుకుతుందని దీన్ని అందరూ అమలు చేయాలని సూచించారు.అనంతరం మహతి ఫౌండేషన్ చే గర్భిణీలకు పౌష్టికాహారం అందజేశారు.ఈ కార్యక్రమానికి ఆరోగ్య సిబ్బంది మహతి ఫౌండేషన్ కార్యనిర్వాహక సభ్యులు పాల్గొన్నారు.

ఆంజనేయ స్వామిని దర్శించుకున్న పులివర్తి నాని

విశాలాంధ్ర-పాకాల : చంద్రగిరి శాసనసభ్యులు పులివర్తి నాని సోమవారం పాకాల మండలం శంఖంపల్లిలోని వీరాంజనేయస్వామిని దర్శించుకున్నారు. ఆలయానికి చేరుకున్న ఆయన స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించి, దర్శించుకున్నారు. ఆలయ అర్చకులు ఆయన పేరుతో అర్చన చేసితీర్థప్రసాదాలు అందజేశారు.

గుజ్జు పరిశ్రమ యాజమాన్యాలు డబ్బులు చెల్లించాలని రోడ్డెక్కిన మామిడి రైతులు

విశాలాంధ్ర - పాకాల : మామిడికాయలకు గుజ్జు పరిశ్రమ యాజమాన్యాలు వెంటనే డబ్బులు చెల్లించాలంటూ సోమవారం పాకాల మండలంలోని మామిడి రైతులు రోడ్డెక్కారు. మామిడి కాయలకు మామిడి సీజన్లో ప్రభుత్వం ప్రకటించిన విధంగా బుజ్జి పరిశ్రమ యాజమాన్యాలు కిలో మామిడికి ఎనిమిది రూపాయలు చొప్పున డబ్బులు వెంటనే చెల్లించాలని కోరుతూ మామిడి రైతులు పాకాల పట్టణ సమీపంలోని రామిరెడ్డి ఇండ్లు వద్ద గల గుజ్జు ఫ్యాక్టరీ ఎదుట ధర్నా నిర్వహించి యాజమాన్యానికి వెంటనే డబ్బులు చెల్లించాలని డిమాండ్ చేస్తూ వినతి పత్రం అందజేశారు. అనంతరం అక్కడ నుండి ర్యాలీగా పాకాల పట్టణంలో చేరుకొని చిత్తూరు కూడలి వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మామిడికాయలకు రాష్ట్ర ప్రభుత్వం నాలుగు రూపాయలు గుజ్జు పరిశ్రమ యాజమాన్యాలు ఎనిమిది రూపాయలు చొప్పున చెల్లిస్తాయని ప్రభుత్వం ప్రకటించిందన్నారు. దీనిని నమ్మిన మామిడి రైతులు గుజ్జు ఫ్యాక్టరీలకు మామిడికాయలు సరఫరా చేశారని రాష్ట్ర ప్రభుత్వం చెప్పిన మాట ప్రకారం కిలో మామిడి కి నాలుగు రూపాయలు చొప్పున అందజేసిందని అయితే గుజ్జు యాజమాన్యాలు ఇప్పటివరకు మామిడి రైతులకు డబ్బులు ఇవ్వడం లేదన్నారు. డిసెంబర్ నెల నుండి మామిడి తోటలకు మందులు పిచ్చికారి చేయాల్సి ఉందని రైతులు చేతిలో డబ్బులు లేక ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి తలెత్తిందని కావున గుజ్జు యాజమాన్యాలు తక్షణమే డబ్బులు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండలంలోని మామిడి రైతులు పాల్గొన్నారు.

యూరియా కోసం రైతులు అధైర్య పడొద్దు

విశాలాంధ్ర-బాలాయపల్లి : రైతులు యూరియా కోసం అధైర్య పడాల్సిన అవసరం లేదని వ్యవసాయశాఖ ఎ డి ఎ అనసూయ అన్నారు. సోమవారం మండలం లోని నిడిగల్లు సొసైటీ అధ్యక్షులు ఆది వెంకటకృష్ణ రెడ్డి ఆధ్వర్యంలో నిడిగల్లు సొసైటీ లో యూరియా పంపిణీ చేశారు.రాయి సత్యనారాయణ లు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ యూరియా కోసం రైతులు ఎలాంటి అపోహలు పడొద్దు అన్నారు. అనంతరం సొసైటీ అధ్యక్షులు వెంకట కృష్ణా రెడ్డి మాట్లాడుతూ ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ సహకారం తో యూరియా కొరత లేకుండా చేస్తామన్నారు.యూరియా కార్డు పొందిన ప్రతి రైతుకు యూరియా అందిస్తామన్నారు.. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ శాఖ అదికారిణి విజయలక్ష్మి, సొసైటీ సభ్యులు రామ్మోహన్ నాయుడు. రాంబాబు, గాజులపల్లి నీటి సంఘం అధ్యకులు దాసరి కోటేశ్వరావు, కాలగంద నీటి సంఘం అధ్యక్షులు వయ్యావూరు పెంచలయ్య. మారెళ్ల వెంకటాద్రి తదితరులు పాల్గొన్నారు.

సిపిఐ, తిరుపతి జిల్లా సమితి సభ్యులుగా ఎస్.అల్లా బకాష్

విశాలాంధ్ర-తిరుపతి : భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) జిల్లా సమితి సమావేశం ఆదివారం స్థానిక బైరాగిపట్టెడలోని గంధమనేని శివయ్య భవన్లో పి.బాలకృష్ణ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో జిల్లా సమితి సభ్యులుగా ఎస్. అల్లా బకాష్‌ను నియమిస్తున్నట్లు సిపిఐ జిల్లా కార్యదర్శి పి.మురళి తెలిపారు. పార్టీ నాకు అప్పగించిన బాధ్యతను సక్రమంగా నిర్వహిస్తానని అలాగే నాకు అవకాశం కల్పించిన పార్టీ అది నాయకత్వానికి ఎస్ అల్లా బకాష్ కృతజ్ఞతలు తెలిపారు.

వాహనాలు తనిఖీ చేసిన ఎస్సై వెంకటేష్

విశాలాంధ్ర-పిచ్చాటూరు : దేశ రాజధాని ఢిల్లీ లో సోమవారం సాయంత్రం బాంబు పేలుడు ఘటనపై ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు అప్రమత్తమైన పిచ్చాటూరు మండలం ఎస్సై వెంకటేష్ ఆధ్వర్యంలో పిచ్చాటూరు బైపాస్ మరియు టౌన్ నందు ప్రతి ఒక్క వాహనాలను తనిఖీ చేస్తూ వారి వివరాలను సేకరిస్తూ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా తన సిబ్బందితో ముమ్మరంగా తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బందులు పాల్గొన్నారు.

మోహన్ బాబు యూనివర్సిటిని సందర్శించిన పెన్ స్టేట్ యూనివర్సిటీ ప్రతినిధుల బృందం.

విశాలాంధ్ర - చంద్రగిరి: అమెరికా పెన్ స్టేట్ యూనివర్సిటీ ప్రతినిధుల బృందం సోమవారం తిరుపతిలోని మోహన్ బాబు యూనివర్సిటి యంబియుని సందర్శించింది. ఈ సందర్శనలో విద్యార్థులు మరియు అధ్యాపకుల మార్పిడి కోసం కొత్త చొరవలను చర్చిస్తూ, రెండు విశ్వవిద్యాలయాల మధ్య సహకార సంబంధాలను మరింత బలోపేతం చేశారు. ఈ వ్యూహాత్మక భాగస్వామ్యం భారతదేశంలో క్యూ ఎస్ 100 టాప్ 100 గ్లోబల్ యూనివర్సిటీతో మొదటి ఉమ్మడి డిగ్రీ ప్రోగ్రాంగా నిలుస్తోంది.ఈ బృందంలో ప్రొఫెసర్ రే వెంకటరామన్ చైర్ పి ఎస్ సి ఎమ్ మరియు మార్కెటింగ్ బ్లాక్ స్కూల్ ఆఫ్ బిజినెస్ అమండా లూట్జ్ (అసోసియేట్ డైరెక్టర్, గ్రాడ్యుయేట్ అడ్మిషన్స్, హారిస్బర్గ్ క్యాంపస్ మరియు వెండి మొయ్నిహాన్ (గ్లోబల్ ఎంగేజ్ మెంట్ కోఆర్డినేటర్, పెన్ స్టేట్ యూనివర్సిటీ) పాల్గొన్నారు. ఈ భాగస్వామ్యం కింద విద్యార్థులు ప్రారంభ సంవత్సరాలను యంబియులో పూర్తి చేసి, తరువాత పెన్ స్టేట్ యూనివర్సిటీలో ఉన్నత చదువులు కొనసాగించగలరు. విద్యార్థుల కోసం ఉమ్మడి డిగ్రీ ప్రోగ్రామ్ లు, స్కాలర్షిప్లు మరియు ఆర్థిక సహాయం వంటి అవకాశాలు అందుబాటులో ఉంటాయి. విద్యా రంగానికి అతీతంగా ఈ భాగస్వామ్యం సాంస్కృతిక మార్పిడి, ఉమ్మడి పరిశోధన ప్రాజెక్టులు మరియు అధ్యాపక సహకారం ద్వారా అంతర్జాతీయ అనుభవాన్ని పెంపొందిస్తుంది. ఈ కార్యక్రమంలో యంబియు నుండి ఉపకులపతి ప్రొ. నాగరాజ్ రామరావు, రిజిస్ట్రార్ డా. కె. సారధి, డీన్ అకాడెమిక్స్ డా. పి.వి. రమణ తదితరులు పాల్గొన్నారు. రెండు విశ్వవిద్యాలయాల నాయకులు ప్రపంచ స్థాయి నైపుణ్యాలతో ఉన్న గ్రాడ్యుయేట్లను తయారు చేయాలనే ఉమ్మడి లక్ష్యం పట్ల ఉత్సాహం వ్యక్తం చేశారు. అలాగే యంబియు విద్యార్థులు పెన్ స్టేట్ ప్రతినిధులతో ఉత్సాహంగా ముచ్చటించారు.

అందెశ్రీ మృతిపై ఎమ్మెల్యే సంతాపం

విశాలాంధ్ర -శ్రీకాళహస్తి: ప్రముఖ రచయిత అందెశ్రీ మృతిపై శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్‌రెడ్డి సోమవారం సంతాపం వ్యక్తం చేశారు. ఆయన మాట్లాడుతూ తెలుగు సాహిత్యంలో అందెశ్రీది ప్రత్యేక స్తానమన్నారు. 2006లో విడుదల అయిన గంగ సినిమాకు ఆయనకు ఉత్తమ గేయ రచయితగా నంది అవార్డు దక్కిందన్నారు. ఆయన రచనలకు అనేక పురస్కారాలు అందాయన్నారు. కాకతీయ యూనివర్శిటీ డాక్టరేట్, గణపతి సచ్చిదానంగా స్వామిచే స్వర్ణకంకణం, ఆకాడమి ఆఫ్ యూనివర్శిటీ గ్లోబల్‌పీస్ డాక్టరేట్, దాశరధి పురస్కారం ఇలా అనేక పురస్కారాలు అందుకున్నారన్నారు. ఆయన అకాల మరణం తెలుగు సాహిత్యా రంగానికి తీరని లోటు అన్నారు .ఆయన లేని లోటును పూడ్చలేనిదనితెలిపారు. ఆయన ఆత్మకు శాంతి కలగాలని భగవంతుని ప్రార్థిస్తూ ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

స్వమిత్వతో నివేశ స్థలాల హక్కు పత్రాలు

విశాలాంధ్ర-బాలాయపల్లి :గ్రామాల్లోని ప్రజలకు వారి నివేశ స్థలాలకు హక్కులు కల్పించాలనే ఉద్దేశంతో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు స్వమిత్వ కార్యక్రమాన్ని ప్రవేశ పెట్టడం జరిగిందని డిడిఓ వాణిరెడ్డి అన్నారు. బుదవారం మండలంలోని హస్తకావేరి, అరిగేపల్లి గ్రామాల్లో ఎంపీడిఓ నారాయణ ఆధ్వర్యంలో వెంగమాంబపురం, అక్కసముద్రం గ్రామాల్లొ డిప్యూటీ ఎంపీడీఓ రామకృష్ణ ఆధ్వర్యంలో స్వమిత్వ గ్రామసభలు నిర్వహించారు. వెంగమాంబపురంలో జరిగిన గ్రామ సభలో డిడిఓ వాణిరెడ్డి పాల్గొని మాట్లాడుతూ గ్రామాల్లోని నివాసాలకు సర్వే నిర్వహించి గ్రామ కంఠం స్థలాల్లో ఇళ్లు నిర్మించుకుని ఉన్న లబ్దిదారులకు మొదటగా హక్కు పత్రాలు కల్పించేందుకు వారి అభ్యంతరాలు తెలుసుకునేందుకు స్వమిత్వ(9)2 నోటీసు అందజేయడం జరుగుతందని పేర్కొన్నారు. నోటీసులు ప్రక్రియ ముగిశాక లబ్దిదారులకు హక్కుపత్రాలు అందజేయడం జరుగుతుం దన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బి వెంకటసుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

రాఘవయ్య మృతదేహానికి పలువురు నివాళులు

విశాలాంధ్ర -పిచ్చాటూరు :పిచ్చాటూరు మండలం, కీలపూడి పంచాయతీ, జి ఎస్ పురం ఏ ఏ డబ్ల్యూ కాలనీలో విజయ్ భరత్ గారి తండ్రి రాఘవయ్య అకస్మాత్తుగా మృతి చెందారు. విషయం తెలుసుకున్న మీసేవ విజయ్ భౌతిక కాయానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను ఓదార్చి పరామర్శించడం జరిగింది.

రాష్ట్ర మొదిలియార్ కార్పొరేషన్ డైరెక్టర్‌గా శరవణ

విశాలాంధ్ర - పాకాల : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మొదలియార్ కార్పొరేషన్ డైరెక్టర్ గా పాకాల పట్టణానికి చెందిన ఎస్. శరవణ నియమితులయ్యారు . తాను మొదలియార్ కార్పొరేషన్ డైరెక్టర్ గా నియమితులయ్యేందుకు కృషి చేసిన చంద్రగిరి శాసనసభ్యులు పులివర్తి నానికి ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు. మొదిలియార్ కార్పొరేషన్ డైరెక్టర్ గా శరవణ నియమితులు కావడంతో పలువురు కూటమి నాయకులు ఆయనకు అభినందనలు తెలియజేశారు.

13న సాధారణ సర్వసభ్య సమావేశం



విశాలాంధ్రః బైరెడ్డిపల్లి: బైరెడ్డిపల్లి మండల ఎంపీడీవో కార్యాలయం నందు ఈనెల 13వ తేదీన సాధారణ సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నట్లు మండల అభివృద్ధి అధికారి చంద్రశేఖర్ రెడ్డి తెలియజేశారు. ప్రాదేశిక నియోజకవర్గ సభ్యులు కో-ఆపరేటివ్ సభ్యులు, జిల్లా నియోజకవర్గ ప్రాదేశిక సభ్యులు సర్పంచులు మండల అధికారులు, వివిధ ప్రభుత్వ శాఖల ప్రతినిధులు హాజరుకావాలని,ఈ సర్వసభ్య సమావేశం ఈనెల 13వ తేదీన ఉదయం 10:30 గంటలకు ప్రారంభమవుతుందని సకాలంలో సభ్యులందరూ సమావేశంలో పాల్గొనాలని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు.

శ్రీ వినాయక స్వామి వారి సన్నిధిలో రష్యన్ దేశస్తులు

విశాలాంధ్ర-పూతలపట్టు: శ్రీ స్వామివారి దర్శించుకున్న 10 మంది రష్యన్ దేశస్తులు స్వామివారిని దర్శించుకుని స్వామివారి ఆశీస్సులు పొందారు, వీరికి అలయ అధికారులు దర్శన ఏర్పాటు చేసిన ఆలయ అధికారులు. వీరికి శేసవస్త్రాలు చిత్రపటాలనందించి దర్శన ఏర్పాట్లు చేసినఅలయ అధికారులు ఎ ఈ ఒ రవీంద్రబాబు ఆలయ అధికారులు అర్చకులు తదితరులు పాల్గొన్నారు.

నూతన అసోసియేషన్ ఏర్పాటు

విశాలాంధ్ర-రేణిగుంట:రేణిగుంట పంచాయతీ పరిధిలోని తిరుపతి రేణిగుంట రహదారి పాత ఈనాడు ఆఫీస్ వెనక ఉన్న లక్ష్మి నివాసం లేఔట్, గణపతి లేఔట్, డైమండ్ ఎర్త్ లేఔట్ లో కాపురం ఉంటున్న ఇంటి యజమానులు తమ సమస్యల పరిష్కారం కోసం నూతనంగా శ్రీ లక్ష్మీ గణపతి డైమండ్ ఎర్త్ అసోసియేషన్ ను సోమ వారం ఏర్పాటు చేసుకున్నారు. సభ్యులు సమావేశమై అధ్యక్షుడిగా డాక్టర్ టి ప్రకాష్, ప్రధాన కార్యదర్శిగా ఏ శ్రీనివాసరెడ్డి, ట్రెజరర్ గా ఎల్ సూర్యనారాయణ లను ఏకగ్రీ వంగా ఎన్నుకున్నారు. గత పది సంవత్సరాలు పైగా స్థానికంగా కాపురం ఉంటు న్నామని స్థానికంగా ఉన్న సమస్యలపై విడివిడిగా ఎంత ప్రయత్నించినా సమస్యలు పరిష్కారం కాలేదని అన్నారు. అందుకే అందరూ కలిసి అసోసియేషన్ గా ఉండి స్థానిక సమస్యలను అధికారుల దృష్టికి తీసుకుని వెళ్లి పరిష్కరించే విధంగా ముందుకెళ్తామని అన్నారు. అసోసియేషన్లో మొత్తం 25 మంది సభ్యులు ఉన్నారని తెలిపారు

హత్య కేసులో చాకచక్యంగా వ్యవహరించిన గాజుల మన్యం పోలీసులు

వీడిన మిస్టరీ పోలీస్ బృందాన్ని అభినందించిన తిరుపతి జిల్లా ఎస్పీ సుబ్బారాయుడు

విశాలాంధ్ర-రేణిగుంట: తిరుపతి జిల్లా ఎస్పీ సుబ్బరాయుడు ఆదేశాల మేరకు అదనపు ఎస్పీ రవి మనోహరాచారి పర్యవేక్షణలో రేణిగుంట డిఎస్పీ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో, గాజుల మన్యం పోలీస్ స్టేషన్ పరిధిలో గత ఐదు రోజుల ముందు మనోజ్ హత్య కేసును పోలీసులు వేగవంతంగా చేదించారు. వివరాల్లోకి వెళితే పోలీసులు తమకు వచ్చిన సమాచారం మేరకు సీఐ జయచంద్ర తమ సిబ్బందితో కలిసి ,రేణిగుంట కడప రోడ్డులోని కట్ట పుట్టాలమ్మ ఆలయం వద్ద సోమవారం ముగ్గురు అనుమానితులను ,అదుపులోకి తీసుకొని విచారించారు. హరి ప్రసాద్, సుధాకర్, శ్యామ్సన్ ల సహాయంతో మనోజ్ ను హతమార్చినట్టు, పోలీసు దర్యాప్తు లో ఒప్పుకున్నారు. మనోజ్, హరి ప్రసాద్ గతంలో దొంగతనాలు చేసి జైలుకు వెళ్లారని, మరి కొన్ని కేసుల్లో మనోజ్, హరి ప్రసాద్ పేరు చెప్పి ఇబ్బంది పెట్టడం వలన కక్ష పెంచుకున్నట్లు తేలింది. నిందితులను అదుపులోకి తీసుకొని జ్యుడీషియల్ రిమాండ్ నిమిత్తం న్యాయస్థానంకు హాజరు పరుస్తామని తెలిపారు. ఈ హత్య కేసు నాలుగు రోజుల్లో చేదించి నిందితులను అరెస్టు చేసినందుకు తిరుపతి జిల్లా ఎస్పీ సుబ్బారాయుడు పోలీస్ బృందానికి, రివార్డులు అందజేసి, అభినందించారు.

ఎద్దు అడ్డు తొలగించినందుకు కృతజ్ఞతలు"

విశాలాంధ్ర- బైరెడ్డిపల్లి: బైరెడ్డిపల్లి మండల కేంద్రంలోని ఔకుపాలెం లో రోడ్డుకు అడ్డంగా గత 20 సంవత్సరాల నుండి షెడ్డును వేసి భారీ ఎద్దును సెమన్ కోసం పెంచడం వలన అక్కడ నివసిస్తున్న వారు అనేక ఇబ్బందులకు గురి అవడం తెలిసిన విషయమే, అక్కడివారు తమ గోడును జిల్లా కలెక్టర్ వారికి విన్నవించుకోవడంతో వారి ఆదేశాల మేరకు ఎమ్మార్వో ప్రసన్నకుమార్ పోలీసుల సహకారంతో అక్కడి నుండి ఎద్దును, దానికోసం నిర్మించిన షెడ్డును తీసివేయడం జరిగినది. దీనికి ప్రతిఫలంగా అక్కడ నివసిస్తున్నవారు మండల పోలీసు వారికి,రెవెన్యూ సిబ్బంది ఆర్ఐ,దాము, విఆర్ఓ,రాజేష్,భరణి లకు తమ కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం జూకుపాలెం లో నివసిస స్తున్న వారి అభ్యర్థన మేరకు సంబంధిత మండల నాయకుల సహా య సహకారాలతో సీసీ రోడ్డును ఏర్పాటు చేయాలని తెలియ జేయడం జరిగినది. వారి వద్ద నుండి రాతపూర్వకంగా అర్జీని తీసుకొని ఎంపీడీవోకి అందివ్వడం జరుగుతుందని సంబంధిత అధికారులు తెలియజేశారు.

బంగారు కుటుంబాల దత్తతకు

ఎన్ఆర్ఐ సుబ్రహ్మణ్యం రాజు ముందడుగు

విశాలాంధ్ర -తిరుపతి కలెక్టరేట్: రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పి4 (పీపుల్, ప్లానింగ్, పార్టిసిపేషన్, ప్రోగ్రెస్) కార్యక్రమంలో భాగంగా పలు బంగారు కుటుంబాలను దత్తత తీసుకునేందుకు ఎన్ఆర్ఐ పారిశ్రామికవేత్త సుబ్రహ్మణ్యం రాజు ముందుకొచ్చారు. సోమవారం ఆయన జిల్లా కలెక్టర్‌ను కలిసి ఈ విషయం తెలిపారు. సమాజానికి సేవ చేయాలనే సంకల్పంతో తాను ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాల్లో భాగస్వామ్యమవుతున్నానని సుబ్రహ్మణ్యం రాజు పేర్కొన్నారు. తన స్నేహితుడు కడపకు చెందిన మహమ్మద్ అరీఫ్ తిరుపతి జిల్లాలో ఒక గ్రామాన్ని దత్తత తీసుకున్న విషయం తెలిసి ప్రేరణ పొందినట్లు తెలిపారు. పి4 దత్తత కార్యక్రమంలో మార్గదర్శిగా మారి, గ్రామాల వారీగా ఆరోగ్యం, విద్య, నైపుణ్యాభివృద్ధి వంటి రంగాల్లో అవసరమైన చేయూత అందించేందుకు ముందుకొస్తున్నానని ఆయన వివరించారు.జిల్లా కలెక్టర్ సుబ్రహ్మణ్యం రాజు తీసుకున్న నిర్ణయాన్ని అభినందిస్తూ, ఇలాంటి సేవా కార్యక్రమాలు ప్రభుత్వానికి, సమాజానికి ఆదర్శప్రాయమని అన్నారు. మంచిమనసుతో ముందుకొచ్చిన వారిని ప్రభుత్వం, జిల్లా యంత్రాంగం ఎల్లప్పుడూ ప్రోత్సహిస్తుందని తెలిపారు. ఈ సందర్భంగా ముఖ్య ప్రణాళికాధికారి పి.రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

మండలంలో మాజీ మంత్రి పెద్దిరెడ్డి పర్యటన

విశాలాంధ్ర-చౌడేపల్లి: మండలంలోని పలుచోట్ల విస్తృత పర్యటన చేస్తూ ఆయన మాట్లాడుతూచంద్రబాబు హామీలను నమ్మడం అంటే మోసపోవడమే రాబోవు ఎన్నికలలో - కూటమి ప్రభుత్వానికి ఓటమి తప్పదురాష్ట్రంలో - అభివృద్ధి సంక్షేమం మరచి వేదింపులకే పరిమితం చేస్తున్న..బాబుఎన్నికల్లో సంపద సృష్టిస్తా....పేదలకు పంచుతా... అని ఊకదంపుడు ప్రసంగాలు ఇచ్చిన చంద్రబాబు ఆ సంపద సృష్టి ఎలా ఉంటుందో గత సీఎం వైఎస్.జగన్ ను చూసి నేర్చుకోవాలని మాజీ మంత్రి ఎద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అన్నారు. ఆయన సోమవారం చౌడేపల్లి మండలంలోని ఏ.కొత్తకోట, ఓదుల పేట, దుర్గ సముద్రం, చి ట్ రెడ్డిపల్లి,చౌడేపల్లి, పుదీపట్ల, చింత మాకలపల్లి, పెద్ద ఎల్లకుంట్ల, దిగువపల్లి, వెంగలపల్లి గ్రామాలలో విస్తృతంగా పర్యటించి ప్రజల ఆదరాభిమానాలను పొందారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పెద్దిరెడ్డి మాట్లాడుతూ సంపద సృష్టించడం అంటే ప్రభుత్వ ఆస్తులను ప్రైవేటీకరించడమా...? అని ప్రశ్నించారు. ప్రభుత్వ రంగంలో ఆస్తులను అభివృద్ధి పరచి, వాటి ద్వారా సంపద పెంచాల్సింది పోయి, వేల కోట్ల ప్రభుత్వ సంపద ప్రైవేటు వ్యక్తులకు దోచిపెడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రతిపక్షంలో ఉన్న టీడీపీ ప్రజల మధ్య విబేదాలు సృష్టించిందని విమర్శించారు. దీనిపై జగన్ మాట్లాడుతూ తాను పేదల పక్షాన ఉన్నానని, ఇది క్లాస్‌వార్ అని ఆయన సీఎంగా ఉన్నప్పుడే ప్రకటించారని గుర్తు చేశారు. ఇప్పుడు అధికారంలోకి వచ్చిన చంద్రబాబు క్లాస్‌వార్ ఏమిటో చేతల్లో నిరూపిస్తున్నారని ఎద్దేవ చేశారు. పేదల కోసం జగన్ నిర్మించిన 17 వైద్య కళాశాలలను ప్రైవేట్ వ్యక్తులకు దారాదత్తం చేసి సంపన్నులకు కట్టబెట్టి,ప్రవీట్ పేద విద్యార్థులకు తీరని ద్రోహం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పరిశ్రమల పేరుతో విలువైన భూములను కారుచౌకగా ప్రైవేటు సంస్థలకు కట్టబెట్టడం , సంపదను దోచిపెట్టడం కాదా అని ప్రశ్నించారు. ఎన్నికల్లో చంద్రబాబు గద్దెను ఎక్కకముందు ఒకటి గద్దె ఎక్కిన తర్వాత మరొకటి హామిలు- వర్షం గుప్పించి అధికారంలోకి వచ్చాక వాటిని ప్రక్కన బెట్టి ప్రజలను మోసం చేయడమేనన్న విషయం మరో సారి స్పష్టమైందని అన్నారు. పేదల ఆర్థిక అభివృద్ధికి దోహదపడే పథకాలను మాజీ మంత్రి జగన్ మోహన్ రెడ్డి అమలు చేస్తే.... వాటిని రద్దు పరసి పథకాలకు పేర్లు మార్చి సూపర్ సిక్స్ హామిలతో చంద్రబాబు రాష్ట్ర ప్రజలను మోసం చేశారని ఆరోపించారు. కూటమి ప్రభుత్వం రాకతో ప్రతిపక్షంపై అక్రమ కేసులు పెట్టి వేటాడటం, వేదించడం విధిగా పని చేస్తున్నారని ఆరోపించారు. ఇలాంటి ప్రభుత్వానికి తగిన గుణపాఠం నేర్పేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని, ప్రజా ఉధ్యమం తప్పదని హెచ్చరించారు. ఈనెల 12న జరగనున్న నిరసన ర్యాలీకి ప్రతి ఒక్కరు పాల్గొని , జయప్రదం చేయాలని పెద్దిరెడ్డి కోరారు. ఈ సమావేశంలో చౌడేపల్లి మండల జడ్పిటిసి మరియు వైఎస్ఆర్సిపి పార్టీ ఉపాధ్యక్షుడు నడుంపల్లి దామోదర్ రాజు ఎంపీపీ రుక్మిణమ్మ చౌడేపల్లి మండలం వైఎస్సార్ సీపీ పార్టీ అధ్యక్షుడు నాగభూషణ్ రెడ్డి, ఉపాధ్యక్షుడు జంగాలపల్లి రమణ, వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకుడు ఎల్లంపల్లి గురుమూర్తి, దుర్గ సముద్రం చెంగారెడ్డి, రాంబాణం శ్రీనివాసులు, అల్తాఫ్ హుస్సేన్, వెంగలపల్లి శ్రీనివాసులు, చౌడేపల్లి మండల సర్పంచులు,ఎంపీటీసీలు, మాజీ ప్రజా ప్రతినిధులు, వైయస్సార్ సిపి నాయకులు, కార్యకర్తలు, మాజీ మంత్రి పెద్దిరెడ్డి అభిమానులు, వైఎస్ఆర్సిపి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

అర్జీలకు సకాలంలో పరిష్కారం చూపాలి

కలెక్టర్ పిజిఆర్ఎస్ కు 266 అర్జీలు

విశాలాంధ్ర-తిరుపతి కలెక్టరేట్: ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్) కార్యక్రమంలో వచ్చిన అర్జీలకు నాణ్యమైన పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ డా.ఎస్. వెంకటేశ్వర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ నందు నిర్వహించిన పిజిఆర్ఎస్ లో ట్రైని కలెక్టర్ సందీప్ రఘువాన్సీతో పాటు స్పెషల్ డిప్యూటీ కల్లెక్టర్లు దేవేందర్ రెడ్డి, రోజ్ మాండ్, సుధారాణి ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. పిజిఆర్ఎస్ లో వచ్చిన అర్జీలకు నాణ్యమైన పరిష్కారం చూపాలని, అర్జీదారుల సమస్యలపై నిర్లక్ష్యం వహించరాదని తెలిపారు. పెండింగ్ బియాండ్ ఎస్ఎల్ఎ ఓపెనింగ్ లేకుండా అర్జిదారుడు సంతృప్తి చెందేలా అర్జీలకు పరిష్కారం చూపాలన్నారు. పీజిఆర్ఎస్ లో వచ్చు అర్జీలపై నిర్లక్ష్యం వహిస్తే శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

శాఖల వారీగా అర్జీల వివరాలు: రెవెన్యూ -169, సివిల్ సప్లైస్ -4, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ -7, సర్వే శాఖ -10, రూరల్ డెవలప్మెంట్ -1, రూరల్ పావర్టీ -7, పంచాయతీ రాజ్ -13, పాఠశాల విద్యా శాఖ -4, పోలీస్ శాఖ -18, విద్యుత్ శాఖ -2, రిజిస్ట్రేషన్ శాఖ -4, మెడికల్ ఎడ్యుకేషన్ -1, కాలుష్య నివారణ బోర్డు -1, ఎంప్లాయిమెంట్, శిక్షణ -1, ఇరిగేషన్ -4, హౌసింగ్ -1, టిడ్కో -1, హార్టికల్చర్ -1, ఆర్ అండ్ బి -1, వికలాంగులు, వయోవృధుల సంక్షేమ శాఖ -2, కో ఆపరేటివ్ సొసైటీ -1, పబ్లిక్ హెల్త్ -6, జాతీయ రహదారులు -2, కార్మిక శాఖ -1, గిరిజన సంక్షేమ శాఖ -1, సాంఘిక సంక్షేమ శాఖ -1, ఫుడ్ సేఫ్టీ -1, అటవీ శాఖ -1, మొత్తం 266 వినతులు రావడం జరిగిందని సంబంధిత అధికారులు అందరు సదరు అర్జీలపై ప్రత్యేక దృష్టి సారించి వేగవంతంగా పరిష్కరించాలని పిజిఆర్ఎస్ కు హాజరైన వివిధ శాఖలకు జిల్లా అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు.

నయనోత్సవం లక్ష దీపోత్సవం

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తీశ్వరాలయానికి అనుబంధంగా ఉన్న భరద్వాజతీర్థంలో కార్తీకమాసం మూడవ సోమవారం పురస్కరించుకుని లక్ష దీపోత్సవాన్ని నయనోత్సవంగా నిర్వహించారు. పుష్కరణి ప్రాంగణంలో స్వామి అమ్మవార్ల చిత్రపటాలకు విశేష పూజలు నిర్వహించారు. అనంతరం లక్ష దీపోత్సవాన్ని చేపట్టారు. శ్రీకాళహస్తి క్షేత్రంలో లక్ష దీపోత్సవన్ని చేపసట్టారు. ఈకార్యక్మంలో ఎమ్మెల్యే బజ్జాల సుధీర్‌రెడ్డి, చైర్మన్ కొట్టే సాయి ప్రసాద్, ఈవో బాఇపరెడ్డి, పాలకమండలి సభ్యులు, ఆలయ అధికారులు తదితరులు పాల్గొన్నారు. కాగా పలు ఆలయాల్లో మహిళా భక్తులు కార్తీకసోమవారం పురస్కరించుకుని దీపాలు వెలిగించి మొక్కులు చెల్లించుకున్నారు.

సీపీఐ రాష్ట్ర కార్యదర్శి ఈశ్వరయ్యకు సన్మానం

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: సీపీఐ రాష్ట్ర కార్యదర్శిగా ఎన్నికైన ఈశ్వరయ్యను సోమవారం సీపీఐ, ఏఐటీయూసీ నాయకులు తిరుపతిలో ఘనంగా సత్కరించారు. సీపీఐ జిల్లా కార్యదర్శి మురళి మాట్లాడుతూ సిపిఐ రాష్ట్ర కార్యదర్శిగా గుజ్జుల ఈశ్వరయ్య ఎంపిక కావడం పార్టీకి గౌరవకరమైన అంశమన్నారు. ఆయన నాయకత్వం పార్టీని మరింత బలోపేతం చేస్తుందని తెలిపారు. విద్యార్థి దశలోనే అసాధారణ నాయకత్వ లక్షణాలను ప్రదర్శించారన్నారు. ఎప్పుడూ రాజీ పడని స్వభావం, నిర్భయంగా తన అభిప్రాయాలను వ్యక్తపరచే ధైర్యం, ప్రజల సమస్యల పట్ల ఉన్న నిబద్ధత ఆయనను ఇతరుల కంటే ప్రత్యేకుడిగా నిలబెట్టాయని అన్నారు. విద్యార్థుల హక్కుల కోసం పోరాడేవారన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చిన్నం పెంచలయ్య, తిరుపతి పట్టణ కార్యదర్శి జిల్లా విశ్వనాథ్, కత్తి రవి, జనమాల గురవయ్య, వైయస్ మణి, మించల శివకుమార్, తొండు మల్లికార్జున్, కార్తీక్, జ్యోతి, సాయి, మహేష్, సెల్వ తదితరులు పాల్గొన్నారు.

గంజాయి అక్రమ రవాణాపై కఠిన చర్యలు

విశాలాంధ్ర-చంద్రగిరి: జిల్లా పోలీసులు గంజాయి అక్రమ రవాణాపై కఠిన చర్యలు తీసుకుంటూ, దానిని పూర్తిగా అరికట్టే దిశగా నిరంతరంగా పనిచేస్తున్నారు. ఈ క్రమంలో చంద్రగిరి పోలీసులు మరో విజయవంతమైన ఆపరేషన్ ను నిర్వహించారని తిరుపతి ఎస్పీ ఎల్ సుబ్బరాయుడు తెలిపారు. మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ గంజాయి అక్రమ రవాణాపై సమాచారం అందడంతో, చంద్రగిరి డిస్పీ ప్రసాద్, చంద్రగిరి ఎంఆర్ఓ పర్యవేక్షణలో, చంద్రగిరి సిఐ ఎం. సురేష్ కుమార్, ఆర్‌సి పురం ఎస్ఐ ఎం.భక్తవత్సలం, చంద్రగిరి ఎస్ఐ వై.అనిత బృందం ఆదివారం మధ్యాహ్నం తిరుపతి-నాయుడుపేట జాతీయ రహదారి పనపాకం పంచాయతీ తువ్వచేనుపల్లి గ్రామ సమీపంలో ప్రత్యేక తనిఖీలు చేపట్టింది.ఆ సమయంలో ఎంపి 20 ఎహెచ్ 1188 నెంబర్ గల బొలెరో వాహనం అనుమానాస్పదంగా కదులుతుండటంతో ఆపి తనిఖీ చేయగా, వాహనంలో దాచిన 27 ప్యాకెట్ల గంజాయి మొత్తం 32.730 కిలోలు కనుగొన్నారు డ్రైవరు పొన్నుస్వామి సెల్వరాజ్ (43) కలనివాసల్, శివగంగై జిల్లా, తమిళనాడు రాష్ట్రంను అరెస్ట్ చేశారు.వాహనంలో దొరికిన గంజాయి, రెండు మొబైల్ ఫోన్లు, వాహనాన్ని స్వాధీనం చేసుకొని, సుమారు రూ. 6 లక్షల విలువైన సొత్తును జప్తు చేశారు. ఈ కేసులో ప్రతిభ కనబరిచిన చంద్రగిరి డిస్పీ ప్రసాద్, సిఐ ఎం. సురేష్ కుమార్, ఎస్ఐలు ఎం. భక్తవత్సలం, వై.అనిత, తరుణ్, మంజుల, పోలీసు బృందాన్ని ఎస్పీ అభినందించి రివార్డు అందజేశారు.

ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్‌పై సమీక్ష

విశాలాంధ్ర-తిరుమల కల్చరల్: తిరుమలలోని వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లో ఉన్న ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్ పై సోమవారం ఉదయం టీటీడీ అదనపు ఈవో సి.హెచ్.వెంకయ్య చౌదరి, సీవీఎస్వో మురళీకృష్ణతో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్‌ను మరింత అభివృద్ధి చేసేందుకు తీసుకోవాల్సిన చర్యలపై అధికారులతో చర్చించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దర్శన క్యూలైన్ల నిర్వహణను మరింత పటిష్టం చేసేందుకు వైకుంఠం క్యూ కాంప్లెక్స్, నారాయణగిరి షెడ్లు, లోపల, బయట క్యూలైన్లలోని సీసీ కెమెరాలను ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్ తో అనుసంధానం చేయాలని ఆదేశించారు. విజిలెన్స్, వైకుంఠం, ఆలయ సిబ్బంది క్యూలైన్ లో భక్తుల సంఖ్య, కదలికలపై గణాంకాలను ఎప్పటికప్పుడు విశ్లేషించి నిర్ణయాలు తీసుకోవాలన్నారు. ఇందుకు ఐటీ విభాగానికి కావాల్సిన అన్ని సదుపాయాలను కల్పించాలని ఆదేశించారు. కార్య ఫౌండేషన్ యుఎస్ఏ ఇప్పుడున్న సాఫ్ట్ వేర్‌ను రివ్యూ చేసి మరింత అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకోవాలని చెప్పారు. ఇందుకు ఆ సంస్థకు కావాల్సిన పూర్తి సమాచారాన్ని ఎప్పటికప్పుడు వైకుంఠం, విజిలెన్స్ సిబ్బంది అందించాలని తెలిపారు. ఇంటిగ్రెటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్ పై ప్రతివారం సమీక్ష నిర్వహించేందుకు ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో టీటీడీ ఐటీ జీఎం ఫణి కుమార్ నాయుడు, డిప్యూటీ ఈవో లోకనాథం, వీజీవోలు రామ్ కుమార్, సురేంద్ర, డీజీఎం (ఐటి) వెంకటేశ్వర నాయుడు, కార్య ఫౌండేషన్ సంస్థ ప్రతినిధులు జయ ప్రసాద్, రవి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

ప్రజాకవి, నేటి కాలపు వాగ్గేయకారుడు అందెశ్రీ మరణం సమాజానికి తీరని లోటు

ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిన్నం పెంచలయ్య

విశాలాంధ్ర-తిరుపతి: ప్రజాకవి నేటి కాలపు వాగ్గేయకారుడు అందెశ్రీ మరణం ఈ సమాజానికి తీరని లోటు అని ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిన్నం పెంచలయ్య అన్నారు మన కాలపు వాగ్గేయ కారులలో అందెశ్రీ ఒకరు. ఆయన సోమవారం ఉదయం కన్ను మూసినట్లు తెలియడం తో చాలా బాధకలిగించిందన్నారు ఆయనకు 64 ఏళ్ళే ఆయన మరణించడం విచారకరం ఆయనకు ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి రాష్ట్ర సమితి నుంచి శ్రద్ధాంజలి ఘటిస్తున్నది. ఆయన రాసిన "మాయమై పోతున్నడమ్మా మనిషన్న వాడు".. అనే పాట నేటి ప్రపంచీకరణ చేసిన మానవ విధ్వంసాన్ని పాట రూపంలో ఆవిష్కరించాడన్నారు అందెశ్రీ ప్రతి విషయం పట్ల అవగాహన సమాజం పట్ల గౌరవం ఆయనకు ఉన్నందున ఏ విషయాన్ని అయినా నిర్మొహమాటంగా చెప్పగలిగిన ధీటైన కవి అందెశ్రీ అన్నారు ప్రకృతి గురించి చెప్పాలన్న మనిషి మనుగడ గురించి చెప్పాలన్న సమాజంలో ఉన్న లోపాలను ఎత్తి చూపాలన్నా అది అందెశ్రీ కలం నుండి రాలితేనే దానికి పదునైన రూపం వస్తుందని తెలిపారు. ఇంత గొప్ప మనసున్న మహాకవి ఇంతలో నే ఇలాంటి ఈవిషాద వార్త వినడానికి మనసు అంగీకరించడం లేదన్నారు. తెలంగాణ రాష్ట్రం కోసం ఆయన జైజై తెలంగాణ అనే గీతం రాశారు. ఆయనే స్వయంగా పాడేవారు. పాటను రాసి పాడేవారిని వాగ్గేయ కారులంటారు. 2004 లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చినప్పుడు అందెశ్రీ "మానవుడు" పాటను పాఠంగా పెట్టారు అది తెలిసి ఆయన చాలా సంబరపడ్డారు. ఆయనకు కాకతీయ విశ్వవిద్యాలయం అంతకు ముందే గౌరవ డాక్టరేట్ ఇచ్చింది. ఆయన పాటను వాచకంలో పెట్టినాక, ఒక విశ్వవిద్యాలయం ఆచార్యుడు ఎందుకు అంటూ వాచకం నుండి తీసివేస్తే అది తెలిసిన అందెశ్రీ తనకిచ్చిన గౌరవ డాక్టరేట్ ను తిరస్కరిస్తున్నట్లు ప్రకటించినట్లుగా వార్తలు వచ్చాయి అన్నారు. మాయమై పోతున్నడమ్మా మనిషన్నవాడు అని సమాజాన్ని తట్టి లేపిన అందెశ్రీ నేడు మాయమై పోవడం ఆ మాట వినడం కూడా జీర్ణించు కోలేకపోతున్నామని అన్నారు ఆయన మరణానికి సంతాపం వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

అత్యంత వేడుకగా ముక్కంటి మహాశివరాత్రి ఉత్సవాలు

ఎమ్మెల్యే బొజ్జల సుదీర్‌రెడ్డి

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: ఫిబ్రవరిలో జరిగనున్న మహాశివరాత్రి ఉత్సవాలను గతం కన్నా మరింత వేడుకగా నిర్వహజంచేలా ప్రణాళికలు రూపొందిస్తున్నామని శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల సుధీర్‌టరడ్డి అన్నారు. సోమవారం జరిగిన తొలి మండలి సమావేవంలో పలు అంశాలపై చర్చించారు. అనంతరం విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి మాట్లాడుతూ వచ్చే మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు జాతీయ స్థాయిలో కీలక నేతలు, అధికార లతో పాటు అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులను ఆహ్వానిస్తామన్నారు. ఖర్చులు తగ్గించి దేశ వ్యాప్తంగా ఆలయ ఖ్యాతిని మరింత పెంపొందించేలా కార్యాచరణ చేపట్టడంపై చర్చించామన్నారు. అలాగే మాస్టర్న్ అభివద్ధి, అలయంనుంచి లోబావి వరకు రోడ్డు అభివద్ధి, ఇక భక్తులకు నగదు రహిత ఆన్లైన్ సేవలు అందుబాటులోకి తీసుకురావడంపై కసరత్తు చేశామన్నారు. ఇక ముక్కంటి ఆలయ పారిశుధ్య నిర్వహణ రాష్ట్రంలోనే ప్రథమ స్థానంలో నిలిచిందన్నారు. గత కొద్దినెలలుగా వరుసగా ముక్కంటి ఆలయ పారిశుధ్య నిర్వహణకు ప్రశంసలు కొనసాగుతున్నాయన్నారు. ఇక ఆలయంలో సెంట్రల్ ఏసీ సిస్టమ్ ఏ ర్పాటు చేస్తామన్నారు. పిల్లలకు పాలు పంపిణీ చేయడం, భక్తులకు స్వామివారి సన్నిదిలో విబూది, ఆవ వారిసన్నిధిలో కుంకుమను ప్రసాదాలుగా ఇచ్చే అంశంపై దాతల సాయం కార్యక్రమానికి శ్రీకారం చూట్లేల చర్చించున్నారు. ఈకార్యక్రమంలో చైర్మన్ కొట్టే సాయి ప్రసాద్, ఈవో బాపిరెడ్డి, సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.